ఆదివారం

ప్రజాశక్తి

ఆగస్టు 3, 2003

మా తల్లి గోదారి

సర్వే విశ్లేషణ
లోపలి పేజీల్లో.....



చంద్రబాబు పాలనపట్ల మీరు సంతృప్తిగా ఉన్నారా ?

హ్యాపీ బర్త్‌డే

(3-8-2003నుండి 9-8-2003వరకు)

కె. హేమంత్‌కుమార్
5సం॥ ఆగస్టు
కామాక్షి- వీరన్న
రాకెట్ల- అనంతపురం

బి. చింటు
2సం॥, 2001
లలిత- మల్లయ్య
లింగాపానిపల్లి- మహబూబ్‌నగర్

సన్ని
1సం॥4. 8. 2002
సుగుణ-వెంకటనర్సు
రఘునాథ్‌పల్లి-వరంగల్

జి.శ్రీకాంత్
1సం॥, 5-8-2002
అరుణ- రఘు
నవాబుపేట-మహబూబ్‌నగర్

సిహెచ్. గీతాశ్రీ
2సం॥, 5. 8. 2001
మహాలక్ష్మి-శ్రీమన్నారాయణ
పోలమూరు- ప॥గో॥

సైఫా ఫిర్ దౌస్
1సం॥, 5.8.2002
హబీబా ఖాతన్- గౌసొద్దీన్
సిరిసిల్ల- కరీంనగర్

జి. మమత
8సం॥ 5-8- 1995
జయంతి- వెంకటరాంరెడ్డి
చిట్టిగిద్ద- రంగారెడ్డి

ఆర్. సింధులత
2సం॥, ఆగస్టు-2001
భారతి- జానకిరాం
అన్నారం- మహబూబ్‌నగర్

ఆర్. ఇందులత
2సం॥, ఆగస్టు-2001
భారతి- జానకిరాం
అన్నారం- మహబూబ్‌నగర్

వి. భవాని
ఆగస్టు- 5
అరుణ- వి. ఎస్. నారాయణ
చీపురుపల్లి- విజయనగరం

కె. సాహిల్
7సం॥, 6. 8. 1996
అంజన- లక్ష్మయ్య
అశోక్‌నగర్- హైదరాబాద్

అరుణ్‌చంద్
1॥సం,7-8-2002
వెంకటప్పమ్మ- మురహరిరాజు
నరసరావు పేట-గుంటూరు

పి.రాధిక
8సం॥, 7-8-1995
సుజాత- బాలకృష్ణ
పీర్లగుట్ట- వనపర్తి

కె. లక్ష్మీ మౌనిక
1సం॥ 9.8.2002
పద్మజ-కె.వి.జి. రావు
తాడేపల్లిగూడెం- ప॥గో॥

ఎల్. విశ్వాణి
3సం॥
విజయలక్ష్మి-గోవిందనాయుడు
ఉత్తరావల్లి- విజయనగరం

మనలో మాట

సంస్మరణలు - సౌలభ్యాలు

పోయినోళ్లందరూ మంచోళ్ళు
ఉన్నోళ్లు పోయినోళ్ల తీపి గుర్తులు

మనసు కవి ఆత్రేయ చక్కగా సెలవిచ్చారు. పోయినోళ్ళు ఎంత దుర్మార్గులైనా వారి గురించి చెడుగా మాట్లాడటానికి మన సంప్రదాయం ఒప్పుకోదు. పోయినోళ్ళ సంతాప సభల్లో వారి దుర్మార్గాలను చెప్పడానికి వీలు లేదు. నాలుగు మంచి ముక్కలు మాట్లాడాలి. పనిలోపనిగా ముక్కు చీదితే మరీ మంచిది. సంతాప సభల్లో వక్తలకూ ఒక మహదవకాశం లభిస్తుంది. చనిపోయిన వ్యక్తితో తనకున్న పరిచయంలో ఉన్నవీ లేనివీ జోడించి చెప్పవచ్చు. తను ఎదురు పడినప్పుడు ఆ వ్యక్తి తలవాచిపోయేలా చివాట్లు పెట్టేవాడయినా, పాపం ఏ లోకాన ఉన్నాడో కలిసినప్పుడల్లా నన్ను పొగిడేవాడని చెప్పుకోవచ్చు. పరోక్షంగా స్వంత డబ్బా కొట్టుకోవచ్చు. ఉన్నోళ్లు పోయినోళ్ల తీపి గుర్తులని ఆత్రేయగారు చెప్పనే చెప్పారు కదా. అందుకని పోయిన వ్యక్తి తీపి గుర్తును నేనే అని మనవి చేసుకోవచ్చు. సంతాప సభలకు వక్తలుగా వెళ్తే ఇంత ప్రయోజనం ఉంటుందన్నమాట.

ఇక సంస్మరణ సభలయితే మరింత సౌలభ్యం. ఎవరి సంస్మరణ కోసం ఆ సభ ఏర్పాటు చేశారో ఆ వ్యక్తికే పరిమితమై మాట్లాడనక్కర్లేదు. శ్యాంప్రసాద్ ముఖర్జీ సంస్మరణ సభకు వెళ్లి ఇఎంఎస్ నంబూద్రిపాద్ గురించి మాట్లాడవచ్చు. ఇఎంఎస్‌కు, హెడ్గేవార్‌కు ఏ మాత్రం తేడాలేదని చెప్పొచ్చు. పురోగామి సరసన పచ్చి తిరోగామిని కూర్చోబెట్టొచ్చు. ఇందులో మరో మతలబు కూడా ఉంది. ఇఎంఎస్‌ను పొగిడి ఆయన అభిమానులను కాసింత మంచి చేసుకోవచ్చు. వేలుబెట్టడానికి అవకాశంలేని చోట కాలుబెట్టే ప్రయత్నం చేయొచ్చు. అద్వాని అంతటి వాడు ఈ ప్రయోగం చేశారు మరి.

సంతాప సభలూ, సంస్మరణ సభలూ అవసరం లేకుండా కూడా ఈ ప్రక్రియను చేపట్టే మార్గం కూడా ఉంది. గతవారం ఒక పత్రిక అంతపనీ చేసింది. 'గాంధీజీ మాటను నిలబెట్టిన మోడీ, జయలలిత' అంటూ ఒక వ్యాసం ప్రచురించింది. మహాత్ముడితో నేరేంద్ర.... సారీ నరేంద్రమోడీకి పోలిక! మత సామరస్యం కోసం ప్రాణాలర్పించిందొకరు. మతోన్మాదంతో వేలాది మంది ప్రాణాలను హరించిందొకరు. ఏజ్ గ్యాప్ అంటూ ఒకటి ఏడ్చింది గానీ లేకపోతే మోహన్ దాస్‌కు ఈయనే పాఠాలు చెప్పారని కూడా నమ్మబలకొచ్చు. సుదీర్ఘ కాలం సహాయ నిరాకరణోద్యమం నడిపిన నేతకు! మూడురోజుల నమ్మేకే మూకుమ్మడిగా ఉద్యోగులను బర్తరఫ్ చేసిన జయతో సాపత్యమట. హతవిధీ. ఇంత పిదప కాలం వస్తుందని ఆత్రేయకు తెలియదు కాబోలు. తెలిస్తే ఆ హెచ్చరిక కూడా చేసేసి వెళ్ళేవారు.

ఈ సంచికలో . . .

కార్టూన్ కదంబం	. . . 2
కవర్‌స్టోరీ	. . . 4
ఆరోగ్యం	. . . 6
జీవనశైలి	. . . 8
గేయలహరి	. . . 9
బాలల కథ	. . . 11
బాలనేస్తాలు	. . . 12
కచేరి	. . . 14
టూరిస్టుగైడ్	. . . 16
క్రీడారంగం	. . . 17
పుస్తక పరిచయం	. . . 20
రియల్ స్టోరీ	. . . 22
పలుకుబడి	24

వగైరా . . . .

ఇంకా...

పిల్లలు చెప్పేది వినండి!...

బాలవికాసం . . . 10



బాబు విధానాలకు ప్రజల్లో వ్యతిరేకత

సర్వేవిశ్లేషణ . . . I–IV

యాదిగాడు...!

కథ . . . 18, 19



కళద్వారా సంఘీభావాన్ని చాటుతా

కళాసాహితి . . . 21

కార్టూన్ కదంబం


ఎన్నికల ప్రచారం
మళ్ళీ జపం కొత్త కనెక్షన్లు


నన్నడిగితే.. ఉమ్మడి.. పౌరస్మృతి వల్ల .... చాలా లాభాలున్నాయ్ భాయ్!!


ప్రజల్లోకి ఏ మొఖం పెట్టుకొని వెళ్లాలో... తెలియట్లేదట!
మంత్రులు ఎమ్మెల్యేలు
పార్టీ కార్యకర్తలు
ముందే ఎన్నికలు రావచ్చు.. సిద్ధంగండి —బాబు

ఇక అంతా మంచినీళ్ళప్రాయమే!

ఇంటర్‌వ్యూకు వెళ్ళాలంటే ఇంగ్లీష్!
ఇ-మెయిల్ పంపాలంటే ఇంగ్లీష్!
కంప్యూటర్ నేర్చుకోవాలంటే ఇంగ్లీష్!
కాంపిటేటివ్ ఎగ్జామ్స్ వ్రాయాలంటే ఇంగ్లీష్!
విదేశాలకు వెళ్ళాలంటే ఇంగ్లీష్!
ఎక్కడ చూసినా ఇంగ్లీష్.. ఇంగ్లీష్.. ఇంగ్లీష్..

"నేనూ ఎన్నో విధాల ప్రయత్నించి చూసాను. కాని నేను మాత్రం ఇంగ్లీషులో సరిగ్గా మాట్లాడలేకపోతున్నాను. ఏదైనా తప్పుగా మాట్లాడేస్తానేమో అని భయంగా వున్నది".

ఇదేనా మీ ప్రాబ్లమ్...? NO PROBLEM !

మీచేత సరళంగా ఇంగ్లీషులో మాట్లాడించటానికి సులభమైన ఫార్ములా కనిపెట్టాం. అవును, **'స్పీచ్ జనరేటింగు ఫార్ములా' SGF**™ పద్ధతిలో మేము తయారుచేసిన **స్పోకన్ ఇంగ్లీష్ ట్రైనింగ్ కోర్స్** పాఠాలను రోజూ అరగంట చదివి ప్రాక్టీసు చేస్తే చాలు.

వ్యాకరణ దోషం లేకుండా వాక్యాలను రూపొందించి వ్రాయటం నేర్చుకొని ఇంగ్లీషులో తడబడకుండా సరళంగా మాట్లాడటానికి మీవల్ల అవుతుంది. ఇప్పటికే **15** లక్షల మంది ఈ శిక్షణ ద్వారా ఫలితం పొందారు.

ఇంకా ఏంటి ఆలోచిస్తున్నారు?

వెంటనే క్రింద వున్న కూపను పూర్తిచేసి పంపండి. కోర్సు పాఠాలు **V.P.P.** ద్వారా మీ ఇంటిని వెతుక్కుంటూ వస్తాయి. పోస్ట్‌మేన్ వద్ద **రూ. 395/-** చెల్లించి పాఠాలను తీసుకోండి.

ప్రతిరోజూ అరగంట పాఠాలు చదివి ప్రాక్టీసు చెయ్యండి, ఇంగ్లీషులో గడగడమని మాట్లాడండి.

ఇదిగో కూపన్

Yes, నేను అరగంట సమయం కేటాయించి ఇంగ్లీషు నేర్చుకోవాలని ఆశిస్తున్నాను. నాకు కోర్సు పాఠాలను **V.P.P.** ద్వారా వెంటనే పంపండి. పోస్టుమేన్ వద్ద **రూ. 395/-** చెల్లించి తీసుకుంటాను.

పేరు: ....

చిరునామా: ....

....

.... PIN..............

పాఠాలతో పాటు 416 పేజీల ఇంగ్లీష్-తెలుగు డిక్షనరీ ఉచితంగా పొందండి.

VIVEKANANDA INSTITUTE

9 (T), Madley Road, T.Nagar, Chennai - 600 017.

PSKT

వివేకానంద ఇన్‌స్టిట్యూట్
స్పోకన్ ఇంగ్లీష్ ట్రైనింగ్ కోర్స్
ఇక ఇంగ్లీష్ మంచినీళ్ళప్రాయమే!

06/TEL/03/NAGA

వివేకానంద ఇన్‌స్టిట్యూట్‌యొక్క ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: HYDERABAD: (•S.R.NAGAR ☎23714330. •MEHDIPATNAM ☎ 55585223. •DILSUKHNAGAR ☎24044352. •KUKATPALLY ☎ 55341431. •VANASTHALI PURAM ☎24122464) •RAJAHMUNDRY ☎2422003. •KHAMMAM ☎227698. •KAKINADA ☎2386638. •VIJAYAWADA ☎ 2630053. •THIRUPATI ☎2252878. •CUDDAPAH ☎224445. •KURNOOL ☎228770. •NELLORE ☎2327702. •GUNTUR ☎2238541. •VISAKHAPATNAM ☎2738892. •NIZAMABAD ☎235767. •BHIMAVARAM ☎229125. •KARIMNAGAR ☎2234883. •WARANGAL ☎ 2578946. •MIRYALGUDA ☎230130. •ANANTAPUR.

* పులుగు శ్రీనివాస్

"వేదంలా ఘోషించే గోదావరి
అమరధామంలా శోభిల్లే
రాజమహేంద్రి"

అన్నట్లుగానే వరద గోదావరి కెరటాల ఘోష ఇప్పుడు ఉచ్చ స్వరంలోని వేద పఠనంలా వినిపిస్తోంది. గోదావరి పుష్కరాలు రాజమహేంద్రవరానికి అద్వితీయమైన ఆధ్యాత్మిక శోభను చేకూరుస్తున్నాయి. ఓ పక్క వరద గోదావరి ప్రవాహం వరవళ్ళు తొక్కుతుండగా, మరో పక్క నగర ప్రజానీకంలో పుష్కర పారవశ్యం పరవళ్ళు తొక్కుతోంది.



మా తల్లి గోదారి

ఇంకోపక్క దక్షిణ కాశిగా, హరిహర క్షేత్రంగా, నరనారసింహ క్షేత్రాలలో ఒకటిగా పవిత్ర గోదావరి నదీ తీరాన వెలసిన కరీంనగర్ జిల్లా ధర్మపురి క్షేత్రంలో పుష్కరాల సందడి కనిపిస్తోంది.

తెలుగు తొలి కవి నన్నయ్య మహాభారతానికి శ్రీకారం చుట్టిందీ, శ్రీనాధుడు ద్రాక్షారామ సౌందర్యాన్ని వర్ణించిందీ, కందుకూరి వీరేశలింగం రాజశేఖరుడు తెలుగు భాషలో జన్మించిందీ ఈ గోదావరి తీరంలోనే. మహాకవి శ్రీశ్రీ 'బిడ్డకు దక్కని స్తన్యంలో గోదావరి' అని జలఫలాలు జనానికి అందవలసిన అవసరాన్ని పాలకులకు గుర్తు చేసిందీ ఈ గోదావరిపైనే. చరిత్రకందని కాలం నుంచి గోదావరి ప్రవహిస్తూ తెలుగు ప్రజలను ఏదోవిధంగా ప్రభావితం చేస్తూనే ఉంది.

మహారాష్ట్రలోనా నాసికా త్రయంబకంలో జన్మించిన పవిత్ర గోదావరి ఆదిలాబాద్ జిల్లా బాసర వద్ద ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశించి ఏడు జిల్లాల గుండా ప్రవహించి తూర్పుగోదావరి జిల్లా అంతర్వేది దాటిన తర్వాత బంగాళాఖాతంలో కలుస్తోంది. ఈ ఏడు జిల్లాల్లో గోదావరి తీరాన నెలకొన్న పలు పుణ్యక్షేత్రాలు, ప్రసిద్ధ ఆలయాల్లో పండుగ వాతావరణం కనిపిస్తోంది. పన్నెండేళ్ళకోసారి వచ్చే గోదావరి పుష్కరాలు 12 రోజులపాటు అంటే జులై 30న ప్రారంభమై ఆగస్టు 10న ముగుస్తాయి.

ఆకాశగంగ

శ్రీ మహావిష్ణువు వామనావతారం ధరించి బలి చక్రవర్తిని పాతాళానికి అణచి వేసిన కథ మనకు భాగవతంలో కనిపిస్తుంది. ఆ సందర్భంలో విష్ణువు ఒక పాదంతో మొత్తం భూమండలాన్ని, రెండవ పాదంతో ఆకాశం అంతటినీ ఆక్రమించాడని భాగవతం వర్ణించింది.

అలా శ్రీహరి పాదం ఆకాశమండలాన్ని తాకినప్పుడు 'ఆకాశగంగ' ఉద్భవించిందని, ఆయన పాదాన్ని అభిషేకించిందని పురాణాలు వివరిస్తున్నాయి. అందుకే ఆకాశగంగను 'హరిపాదోద్భవగంగ'గా సంభావిస్తూ సుర నది, లేదా దేవనది పేరుతో పిలవడం మొదలైంది. అలా విష్ణువు పాదం నుంచి పుట్టిన సురగంగ నాలుగుదిక్కులకూ నాలుగు పాయలుగా చీలి ప్రవహించిందట. అందులో తూర్పు దిక్కుగా సాగిన ప్రవాహాన్ని మందాకిని పేరుతో దేవతలు, ఋషులు స్వీకరించారు. దక్షిణ దిశగా ప్రవహించిన పాయను పరమ శివుడు స్వీకరించి తన జటాజూటంలో అమర్చుకుని గంగాభవానిగా పేరు తెచ్చాడు. భగీరథుడు తన పూర్వీకుల ను ఉద్ధరించడానికై బ్రహ్మ ప్రయత్నం చేసి భూమిపైకి సాధించి తెచ్చినది అదిగో ఆ గంగానదినే! పశ్చిమదిశ ప్రవాహాన్ని బ్రహ్మదేవుడు తన కమండలంలోకి స్వీకరించాడు. ఇక ఉత్తరం వైపు పాయను బదరీ నారాయణుడు గ్రహించాడు. ఈ విధంగా సురగంగ నాలుగు పాయలై, నలుదిక్కులకు ప్రయాణం కట్టింది. ఇది ఆకాశగంగకు సంబంధించిన వృత్తాంతం!

గోదావరి పుట్టుక

ఇక గోదావరికి చెందిన కథ ఏమిటంటే శివుడి నెత్తికెక్కి కూర్చున్న గంగమ్మకూ, శివుడి అసలు భార్య పార్వతీదేవికీ మధ్య సవతిపోరు పొడసూపింది. పార్వతి ప్రోద్బలంతో ఆమె కొడుకు వినాయకుడు గంగను వెడలగొట్టేందుకు అదనుకోసం కాచుకున్నాడు. ఇదిలా ఉండగా భూలోకంలో వర్షాలు లేక పుష్కర కాలం పాటు కరువు తాండవించింది. ఆ తీవ్ర క్షామాన్ని చూసి చలించిపోయిన గౌతమ మహర్షి-త్రిమూర్తులను ప్రసన్నం చేసుకుని తన ఆశ్రమంలో అన్న సమారాధనకు ఆటంకం లేకుండా వరం సాధించాడు. రోజూ ఆయన తపస్సుకు కూర్చునే ముందు గుప్పెడు ధాన్యం గింజలు

ప్రజాశక్తి బుక్‌హౌస్ పుస్తకప్రదర్శనలు

గోదావరి పుష్కరాల సందర్భంగా ప్రజాశక్తి బుక్‌హౌస్ రాజమండ్రి, భద్రాచలం పట్టణాల్లో పెద్ద పుస్తక ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నది. రాజమండ్రి ఆనంవారి కళా కేంద్రంలో జరుగుతున్న ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎగ్జిబిషన్‌లో రాజకీయ, సామాజిక, సాహిత్య, వైజ్ఞానిక, బాల సాహిత్య తదితర అన్ని రకాల పుస్తకాలు ప్రత్యేక రాయితీతో లభిస్తాయి. భద్రాచలంలో కూడా పెద్ద ఎత్తున స్టాల్ ఏర్పరుస్తున్నారు. పుస్తక ప్రియులు వీటిని ఆదరించి సద్వినియోగం చేసుకోగలరన్న ఆశాభావాన్ని నిర్వాహకులు వ్యక్తం చేశారు.

పుష్కరుడి కథ



పుష్కరుడంటే వరుణదేవుడని ఒకచోట, మహా పుణ్యపురుషుడని ఒకచోట, పుష్కర మంటే తీర్థమని, సరస్సు అనీ పురాణాలు రకరకాలుగా వర్ణించాయి. పుష్కరుడ్ని బ్రహ్మ సృష్టి చేశాడని, అతడు శివుడి కోసం తపస్సు చేశాడని కూడా కొన్ని పురాణాలు వివరించాయి. పుష్కరుడ్ని తీర్థరాజు (గాడ్ ఆఫ్ వాటర్) అని పిలుస్తారు. ఈ లోకంలో నదులన్నీ తమలో స్నానం చేసిన వారి పాపాలన్నింటినీ స్వీకరించడం మూలంగా వాటి పవిత్రత క్షీణించడాన్ని గమనించి పుష్కరుడు చాలా చింతించేవాడు.

ఒకనాడాయన పరమశివుడి కోసం తపస్సు చేసి నదుల దోషాలన్నింటినీ ప్రక్షాళనం చేసే మార్గాన్ని అర్థించాడు. శివుడికి గల ఎనిమిది దేహాలలో జలరూపమైన దేహాన్ని తనకనుగ్రహించమని కోరాడు. దాని ప్రభావం వల్ల పుష్కరుడికి అనంతమైన శక్తి ప్రాప్తించింది. నదులలోని పాపాలన్నింటినీ తొలగించ గల ప్రభావం లభించింది. అందుకే నదులన్నీ పుష్కరుడిని ఆహ్వానించి తమలో నివసించవలసిందిగా అభ్యర్థించ సాగాయి. అటుపిమ్మట పన్నెండు పుణ్య నదులలో పుష్కరుడు ఉండేలా ఏర్పాటు అయింది. ఈ ఏర్పాటు సుర గురువైన బృహస్పతి సంచారాన్ని అనుసరించి నిర్ణయమైంది. అంటే మేషరాశి, వృషభరాశి, మిథునరాశి, ఇలా వరుసగా 12 రాసులలో ఎప్పుడైతే గురుడు సంచరిస్తుంటాడో అప్పుడే పుష్కరుడు కూడా ఆయానదులలో నివసించేలా ఏర్పాటయింది. కనక ప్రతి నదికీ 12 ఏళ్ళకోసారి పుష్కరుడి ఆగమనం సంభవిస్తుంది. అంటే ప్రతినదికీ 12 ఏళ్ళ కోసారి పుష్కరాలు వస్తాయి. పుష్కరాలు వచ్చినపుడు ఆ నదిలో స్నానం మూడున్నర కోట్ల తీర్థాలలో స్నానంతో సమానం అన్నమాట. ఇలా పన్నెండు పుణ్య నదులకు పన్నెండేళ్ళకోసారి పుష్కరాలొచ్చే క్రమం ఇదిగో ఈ వరసలో ఏర్పాటయింది.

సుర గురువగు బృహస్పతి మేషరాశిలో ప్రవేశించినప్పుడు గంగానది పుష్కరము, వృషభరాశియందు ప్రవేశించినపుడు నర్మదా నదీ పుష్కరము, మిథున రాశి యందు గురుడున్నచో సరస్వతీ నదికి పుష్కరము, కర్కటరాశియందున్నచో యమునా నదికి, సింహరాశియందున్న గోదావరి నదికీ, కన్యా రాశియందు కృష్ణానదికి, తులయందు కావేరీ నదికి, వృశ్చికరాశియందు బీమరథీనదికి, ధనూరాశియందు పుష్కరనదికి, మకరము నందు తుంగభద్రానదికి, కుంభయందు సింధునదికి, మీనరాశియందు ప్రణీతానదికి పుష్కరం. దీని ప్రకారం గురువు సింహరాశిలోకి ప్రవేశిస్తున్నాడు. కాబట్టి ఈ ఏడాది గోదావరికి పుష్కరాలొచ్చాయి.

తన ఆశ్రమం చుట్టూ జల్లేవాడట. తిరిగి ఆయన తపస్సు ముగిసేసరికి విత్తనాలు మొలకెత్తి సమృద్ధిగా పంట పండేదట. ఆయన భార్య అహల్య వాటిని బియ్యం చేసి నిత్యాన్నదానం కొనసాగించేదట. దీన్ని అంతటినీ గమనించిన వినాయకుడు ఒకరోజు మాయా గోవును సృష్టించి ఆ రోజు పైరు అంతటినీ స్వాహా చేయించాడు. పైరును పాడు చేస్తోందన్న దృష్టితో గౌతమ మహర్షి ఒక దుర్భపుల్లతో దాన్ని అదిలించబోగా ఆగోవు మరణించింది. గౌతముడికి గోహత్యాపాతకం చుట్టుకుంది. దీంతో ఆయన ఘోరతపస్సు చేసి, శివుడ్ని మెప్పించి గంగను గోకళేబరం మీదుగా పారించాడు. గోవు తిరిగి బతికింది. దీంతో పాటు నీటి సమృద్ధితో పంటలు పండి ఈ భూమి మీద కరువు అంతరించింది.

ఒకనాడు భగీరథుడి వెంట వెళ్ళిన గంగా ప్రవాహాన్ని భాగీరథిగా ఎలాగైతే పిలుస్తూ వచ్చారో- అలాగే గౌతమ మహర్షి తపస్సుకు ఫలితంగా లభించింది కనుక ఈ గంగను 'గౌతమి'గా వ్యవహరించసాగారు. గోవు నిమిత్తమై పుట్టింది. కనుక దీన్నే గోదావరిగా కూడా స్మరిస్తూ వచ్చారు. చివరికి గోదావరి అనే పేరే స్థిరపడిపోయింది. భాగీరథి అయినా గంగానది అయినా గోదావరి అయినా మొత్తం మీద శివుడు శిరస్సు నుండి జాలువారిన సురనదిగా గుర్తించడం ఇక్కడ ప్రధానమైన అంశం!

గోదావరి ప్రాశస్త్యం

అన్ని నదుల మాదిరిగా గోదావరికి కూడా 12 ఏళ్ళకొకసారి తనలో పుష్కరుడు ప్రవేశించిన సందర్భంగా పుష్కరాలొస్తాయి. అంతే కదా అని అనుకోవడం పొరబాటు. మిగిలిన నదులకీ- గోదావరి నదికీ చాలా తేడా వుంది.

అంతేకాదు పవిత్రమైన గంగానదిలో 60వేల సార్లు స్నానం చేసిన ఫలితం పుష్కర గోదావరిలో ఒక్కసారికే లభిస్తుందని పురాణాలు స్పష్టం చేశాయి. పంచభూతాలలో ఏ విధంగా జలం శ్రేష్ఠమైనదో, అలాగే నదులన్నింటిలో గంగ మొదటిది. అయినా గోదావరి నది శ్రేష్ఠత విషయంలో గంగను మించి పోతున్నది.

పుష్కరం అంటే?

పుష్కరం అంటే పుష్టినిచ్చి పోషించేది అని అర్థం. పుష్కరాన్ని గురించి పరంపరగా ఎన్నో గాథలున్నాయి. బహుజన వ్యాప్తిలోని ఒక కథ ఇలా ఉంది.

"ముద్గలుడనే మహర్షి పరమశివుణ్ణి గురించి మహాతపస్సు చేశాడు. శివుడు మెచ్చి ప్రత్యక్షమై వరం కోరుకొమ్మన్నాడు. ఆ మహర్షి మరేమీ కోరుకోకుండా శివునిలో తనను లీనం చేసుకొమ్మన్నాడు. శివుడు అతన్ని తన అష్టమూర్తులలో ఒకటైన జలమూర్తిలో లీనం చేసుకుంటూ ఆ మహర్షికి పుష్కరుడని పేరుపెట్టాడు. అంతేగాక విశ్వంలోని మూడున్నర కోటి తీర్థాలకు రాజును చేశాడు. భూతత్వాన్ని కమండలంగా చేసి పుష్కరుని అందులో ఉంచి బ్రహ్మదేవునికిచ్చాడు. ఆ కమండల జలమే పుష్కర తీర్థంగా మారింది. మూడున్నర కోటి పుణ్య తీర్థాలతో దేవతలతో అందులో ఉంటూ అక్కడ స్నానాదులు చేసిన వారిని తరింప జేస్తున్నాడు. ●

తస్మాత్ జాగ్రత్త

పుష్కరాల సందర్భంగా గోదావరి నదిలో స్నానాలు చేయడం వల్ల వచ్చే పుణ్యం మాట దేవుడెరుగు. కలుషితమైన నీటి వల్ల విష జ్వరాలు, పచ్చకామెర్లు, చర్మవ్యాధులు సంక్రమించే అవకాశం మాత్రం ఖాయమని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ నీటి విశ్లేషణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. గోదావరి స్నానం చేసిన తర్వాత యాత్రికులు లాడ్జి లేదా ఇంటికి వెళ్లిన తర్వాత వెంటనే రెండోసారి స్నానం చేయాలని లేనిపక్షంలో అంటువ్యాధులు సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉందని వారంటున్నారు.

ఆరోగ్య సూచనలు

- ✓ ఏ మాత్రం అనారోగ్యంగా ఉన్నా జాప్యం చేయకుండా వెంటనే వైద్యుని సంప్రదించాలి.
- ✓ తాగే మంచినీరు కలుషితం లేకుండా జాగ్రత్తలు పాటించాలి. ఫిల్టర్ నీళ్ళు కాని, కాచివడపోసిన నీటిని కాని తాగాలి.
- ✓ నీళ్లు తాగేటప్పుడు గ్లాసులు, వాటర్ బాటిళ్లను శుభ్రం చేయాలి.
- ✓ పరిశుభ్రమైన ఆహారాన్నే తీసుకోవాలి.
- ✓ చల్లారిన ఆహారం కాకుండా వేడి పదార్థాలను మాత్రమే తీసుకోవాలి.
- ✓ వీధులు, రోడ్లపై అమ్మే ఆహార పదార్థాలు, తీపి పదార్థాలు, నీళ్ల ప్యాకెట్లు తీసుకోవద్దు.
- ✓ తినే పదార్థాలపై దోమలు, ఈగలు వాలకుండా అప్రమత్తంగా ఉండాలి.
- ✓ ఈగలు, దోమలు వాలే పదార్థాలు ఆహారంగా తీసుకోవద్దు.
- ✓ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి.
- ✓ అన్నం భుజించే సమయంలో చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.
- ✓ జ్వరం, వాంతుల లక్షణాలు కన్పిస్తే అశ్రద్ధ చేయవద్దు.

✻ డాక్టర్ కె.ఎల్.వి. ప్రసాద్

డాక్టర్ తాళ్ళూరి మదన్‌మోహన్‌రావు

ఋతువులన్నింటిలోనూ ఏ ఋతువు మేలు ? అని ఎవరయినా ప్రశ్నిస్తే దానికి సమాధానం చెప్పడానికి కొంచెం ఇబ్బందిగానే ఉంటుంది. ప్రతి ఋతువు కూడా మన జీవితాలలో ప్రకృతి పరంగా ఒక ప్రత్యేకతను, ప్రాధాన్యతను సంతరించుకొని ఉంటుంది. ఆయా ఋతు ధర్మాలను బట్టి కొన్ని ఇబ్బందులు కూడా కలగడం సహజమే. అదే విధంగా జీవితాన్ని ఆహ్లాదంగా అనుభవించే అవకాశం కలగడం కూడా అంతే సహజం!!

ఆరోగ్యరీత్యా అన్ని ఋతువుల్లోనూ ఆయా ఋతువులను, వాతావరణ మార్పులను బట్టి కొన్ని ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇక్కడ చిన్నాపెద్దా, ఆడామగా, రాజూపేదా అనే తేడాలు ఉత్పన్నం కావు. ఆయా కాలాల్లో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు కొన్ని మన అశ్రద్ధ వల్ల, మరికొన్ని ఆయా కాలాల్లో వచ్చే సమస్యల పట్ల సరైన అవగాహన లేకపోవడం వల్ల సంభవిస్తుంటాయి. ఇక్కడ నిరక్షరాస్యత అన్నింటినీ మించిన ప్రధాన శత్రువుగా మనం చెప్పుకోవచ్చు.

పరిసరాల పరిశుభ్రత, ఆహారపు అలవాట్లు, త్రాగేనీటి విషయంలో జాగ్రత్తల పట్ల అప్రమత్తంగా లేకపోయినా అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది.

ఈ నేపథ్యంలో వర్షాకాలంలో వచ్చే కొన్ని ఆరోగ్య సమస్యల గురించి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రస్తుతం వరంగల్ జిల్లా జనగామ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఫిజీషియన్‌గా పని చేస్తున్న డాక్టర్ తాళ్ళూరి మదన్‌మోహన్‌రావు ద్వారా తెలుసుకుందాం.

కాలంతో పయనించే ఆరోగ్య సమస్యలు

○ ఋతువులను బట్టి ఆయా కాలాల్లో ప్రత్యేక ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందా?

ఉంది! ప్రతీ ఋతువు తన ప్రత్యేకతను చాటుతుందన్న విషయం అందరికీ తెలిసిందే! వాతావరణంలో వచ్చే మార్పుల ద్వారా ఉత్పన్నమయ్యే అధిక ఉష్ణోగ్రత, గాలిలోని తేమ, నీటి కాలుష్యం ఒక్కో ఋతువులో ఒక్కో మాదిరిగా ఉంటుంది.

అయితే, ప్రకృతి ప్రసాదించిన వరం వల్ల మన శరీరం ఆయా వాతావరణ మార్పులకు తగినట్లుగా తట్టుకొనే శక్తిని కలిగి ఉంటుంది. ఇది సహజం. కాని, శరీరానికి, ఆరోగ్య సంరక్షణకు సరయిన పోషకాహారం లభించనప్పుడు తప్పకుండా కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

○ వర్షాకాలంలో స్త్రీ – పురుషుల్లో ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది?

స్త్రీ – పురుషులను గురించి చెప్పుకోవలసి వచ్చినప్పుడు లైంగిక సంబంధమైన సమస్యలకు ఋతువులతో సంబంధం లేదు! వాటిని మినహాయిస్తే వైరస్ సంబంధమైన ముఖ్యంగా ఫ్లూ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. మనం త్రాగడానికి ఉపయోగించే నీరు కాలుష్యానికి గురైతే వాంతులు, విరేచనాల వంటి సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది.

కొన్ని జాగ్రత్తల ద్వారా ఈ సమస్యలకు దూరంగా ఉండే అవకాశం ఉంది. వర్షంలో తడిచి వెళ్ళడం కొంతమంది ఆధునిక నాగరికతా లక్షణంగా భావిస్తారు. కాని, ఇలా తడవడం అనారోగ్యాన్ని కొని తెచ్చుకోవడమే అవుతుంది. రక్షిత మంచి నీటి మీద అనుమానం ఉన్నవారు, రక్షిత మంచినీరు అందుబాటులో లేనివారు తప్పనిసరిగా కాచి చల్లార్చి వడకట్టిన నీటిని త్రాగడం అన్ని రకాలా ఆరోగ్యకరం. వర్షపు నీటితో కాలుష్యం అయిన నీటితో స్నానం చేస్తే ఒక్కోసారి శరీరంపై "దద్దుర్లు" వచ్చే అవకాశం ఉంది. ఈ కాలంలో గోరువెచ్చని నీటితో స్నానం చేయడం అన్ని విధాలా శ్రేయస్కరం.

○ వర్షాలు కురిసిన తరువాత పిల్లల్లో ఏమయినా ప్రత్యేక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందా? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

తల్లిదండ్రుల అజాగ్రత్త వల్ల, అపరిశుభ్రత వల్ల అవగాహనాలోపం వల్ల, వర్షాకాలంలో పిల్లలకు ప్రధానంగా వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. పిల్లల్ని ఎక్కువగా వర్షపు నీటిలోనికి పోకుండా చూడాలి. వర్షంలో తడవకుండా జాగ్రత్త పడాలి. కాచి వడపోసిన నీటిని త్రాగించడం మంచిది. వేడినీళ్ళల్లో ఉడకబెట్టి ఉతికిన బట్టలు వాడడం వల్ల పిల్లల్లో ఈ కాలంలో అనేక రకాల చర్మ వ్యాధులను రాకుండా కాపాడవచ్చు.

○ వర్షంలో తడవడం కొందరికి సరదా. ఇది అనారోగ్యానికి దారి తీసే అవకాశం ఉంది కదా! ఇలాంటి వారిలో ఎలాంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది?

వర్షపు నీరు కొన్ని చోట్ల కాలుష్యభరితంగా ఉండవచ్చు. సహజంగా వర్షపునీరు చల్లగా ఉంటాయి. అందువల్ల వర్షంలో తడిస్తే వారి శరీర ఉష్ణోగ్రతలో మార్పు వచ్చే అవకాశం ఉంది. తత్ఫలితంగా జ్వరం రావచ్చును.

వర్షపునీరు ముక్కులోనికి, చెవిలోనికి ప్రవేశించడం వల్ల జలుబు చేయడం, చెవి లోపలి భాగాలు వ్యాధిగ్రస్థమై చెవి నుండి చీము కారడం, చెవికి, గొంతుకు ప్రత్యక్ష సంబంధం ఉండటం వల్ల గొంతు నొప్పి వచ్చి మింగలేక పోవడం, మాట్లాడలేకపోవడం వంటి సమస్యలు మొదలవుతాయి. తడిసిన బట్టలతో ఎక్కువ సేపు గడిపితే చర్మవ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉంది. అందుచేత అదే పనిగా వర్షంలో తడవడం మంచిది కాదు.

○ ఈ కాలంలో తాగే నీటి విషయంలో ఎటువంటి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి?

ప్రభుత్వపరంగా సరఫరా అయ్యే నీరు త్రాగడం అన్ని విధాల మంచిది. మానవ తప్పిదం వల్లనో, యాంత్రిక లోపాల వల్లనో ఇటువంటి

రక్షిత నీరు కలుషితం కావడానికి అవకాశాలుండవచ్చు. అందుచేత కాచి వడపోసిన నీరు త్రాగడమే శ్రేయస్కరం.

మున్సిపాలిటీ కుళాయిల ద్వారా నీటి సదుపాయం లేనివారు బావుల మీద, చెరువుల మీద మంచినీటి కోసం ఆధారపడతారు. ఇలాంటి వారు మాత్రం తప్పనిసరిగా కాచి చల్లార్చిన నీటిని త్రాగడమే మేలు. నీటి ద్వారానే అనేక అంటువ్యాధులు ఈ కాలంలో అధికంగా ప్రబలే అవకాశం ఉంది.

ఓ వర్షాకాలంలో ఇంటి పరిసరాలను, ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ఈ కాలంలో పరిసరాల పరిశుభ్రత విషయంలో ఎంతో జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉంటుంది. గుంటలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. గుంటలలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమల ఉత్పత్తి అధికంగా జరిగి జ్వరం, మెదడువాపు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. పరిసరాలలో పందులు తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దగ్గరలో ప్రవహిస్తున్న మురుగు కాలువలను శుభ్రం చేయించుకోవాలి. మురుగు కాలువలలో చెత్తాచెదారం పడవేయకుండా, కాలువలలో మురికి నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలి. మనం సంచరించే పరిసరాలలో నీరు నిల్వ ఉంటే ఆ ప్రాంతంలో నాచు పట్టి కాలు జారి ఎముకలు విరిగే పరిస్థితులు కూడా ఏర్పడవచ్చు. తడితడిగా ఉండే ప్రాంతంలో తప్పనిసరిగా బ్లీచింగ్ పౌడర్ చల్లడం మంచిది. ఇది నాచును హరించి వేస్తుంది.

దోమల విషయంలోనూ, పందుల సంచారం విషయంలోనూ, చెత్త నిల్వల విషయంలోనూ సంబంధిత అధికారులకు తెలియజేసి సకాలంలో జాగ్రత్త పడటం అవసరం. సమస్యలు వచ్చిన తరువాత ఇబ్బంది పడటం కంటే సమస్యలు తలెత్తకుండా వర్షాకాలం ప్రారంభ సమయంలోనే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

ఓ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వర్షాకాలంలో ప్రత్యేకమైన ఆహారం తీసుకోవలసి ఉంటుందా?

ప్రత్యేకమైన ఆహారం తీసుకోవలసిన అవసరం లేకపోయినప్పటికీ ఆహార పదార్థాల విషయంలో మాత్రం జాగరూకతతో వ్యవహరించడం మంచిది.

ముఖ్యంగా చల్లబడిపోయిన ఆహార పదార్థాలు తిరకపోవడమే మంచిది. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు తీసుకో కూడదు. చిరుతిండ్ల విషయంలో కూడా ఎంతో జాగ్రత్త పాటించాలి. మూతలేని, ఇతరత్రా క్రిమి కీటకాదులనుంచి రక్షణలేని తినుబండారాలను తినకూడదు. పరిశుభ్రమైన ఇంటిలోని నీరే తాగడం మంచిది. మామూలు సమయాల కంటె కొంచెం తక్కువ తినడంలో తప్పులేదు.

ఓ ఋతుమార్పులకు అతీతంగా చాలా మందిలో 'జ్వరం' వస్తుంటుంది. అసలు జ్వరం అంటే ఏమిటి? జ్వరం వచ్చిందని ఎలా నిర్ధారించుకోవాలి ? డాక్టర్‌ను సంప్రదించే ముందు ఏమైనా జాగ్రత్తలు తీసుకోవాలా?

ప్రతివారు ఏదో సందర్భంలో జ్వరం బారిన పడకుండా ఉండరు. జీవిత కాలంలో జ్వరం రాని వారు ప్రపంచ రికార్డుల్లో నిలిచిపోతారు.

నిజానికి జ్వరం అంటే సహజ ఉష్ణోగ్రత కన్నా మన శరీరం ఎక్కువ ఉష్ణోగ్రతను కలిగి ఉంటే, జ్వరం వచ్చిందంటాము.

అంటే సహజంగా 98.6 ఫారన్‌హీట్ డిగ్రీలను శరీర సాధారణ ఉష్ణోగ్రతగా పరిగణిస్తాం. బయటి వాతావరణం చలిగా ఉన్నా, వేడిగా ఉన్నా, పరిస్థితిని బట్టి ఆయా వాతావరణాలను శరీరం తట్టుకునే విధంగా సర్దుబాటు చేసుకుంటుంది. కాని దీనికి భిన్నంగా శరీరంలో ఉష్ణోగ్రత పెరిగినట్లయితే, దానిని జ్వరంగా గుర్తించి వైద్యుల చేత చికిత్స పొందడం అవసరం. సాధారణంగా జ్వరం అనేది వ్యాధి లక్షణమేగాని, వ్యాధి కాదు. అందుచేత వ్యాధి నిర్ధారణ సరిగా జరిగితే తప్ప జ్వరం నుండి కోలుకునే పరిస్థితి రాదు.

వైద్యుల దగ్గరకు పోయే ముందు ప్రత్యేక జాగ్రత్తలు ఏమీ లేకపోయినప్పటికీ, శరీరాల్ని దుప్పటితో కప్పడం లేదా స్వెట్టర్లను వాడడం వంటివి చేయాలి. శరీరాన్ని తడి గుడ్డతో తుడవడం ద్వారా తాత్కాలిక ఉపశమనం లభిస్తుంది.

ఓ జ్వరం, తలనొప్పి, నడుంనొప్పి వంటి సాధారణ సమస్యలకు చాలా మంది మందుల షాపు వాళ్ళ మీద ఆధారపడి స్వంత వైద్యానికి పాల్పడుతుంటారు. ఇలాంటి వారికి మీరిచ్చే సలహా!

జ్వరం, తలనొప్పి, నడుం నొప్పి, పంటినొప్పి వంటి సమస్యలకు చాలా మంది మందుల షాపు వాళ్ళ సలహా మీద ఆధారపడ్డం నిజమే! ఇది సరైన పద్ధతి కానే కాదు. పాశ్చాత్య దేశాలలో వైద్యుల మందుల చీటి లేకుండా మందులు అమ్మడం జరగదు. వైద్యుల దగ్గర ఫీజులు భరించలేని పేద ప్రజలు, చిన్న చిన్న సమస్యల కోసం డాక్టర్‌ను సంప్రదించడం ఎందుకని అతి తెలివి ప్రదర్శించే ధనికులు ఇలాంటి పని చేస్తుంటారు. 'పారసిటమాల్' 'అనాల్జిన్' వంటి బిళ్ళలు ఒకటి, రెండు వాడడం వరకు ఫరవాలేదు గాని సమస్య కారణం తెలుసుకోకుండా మందులు వాడటం సరైన పద్ధతి కాదు.

వ్యాధి నిర్ధారణ, వ్యాధి లక్షణాలు తెలుసుకోకుండా మందులు ఇవ్వడం, తీసుకోవడం కూడా నేరమే! ఈ విషయం ప్రతి ఒక్కరూ గమనించాలి. పడని మందు గురించి తెలుసుకోకుండా వాడితే, ప్రాణానికే ముప్పు రావచ్చు. మన దేశంలో కూడా క్రమక్రమంగా ఈ అలవాటు తగ్గుముఖం పట్టే అవకాశాలు బాగానే కనిపిస్తున్నాయి. మందులు అమ్మే వారిపై కఠిన శిక్షలు విధిస్తే తప్ప సమస్యకు పరిష్కారం దొరకదు. మన దేశంలో కూడా 'కన్స్యూమర్ ఫోరం'ల పాత్ర గణనీయంగా పెరిగితే, అన్నీ అదుపులోకి వస్తాయని భావించవచ్చు. ●

డాక్టర్ జి.ఎస్.కె.శేఖర్,
జనవిజ్ఞాన వేదిక, సబ్‌కమిటీ మెంబర్, హైదరాబాద్

డాక్టర్ సలహాలు

మా బాబుకు ఇప్పుడు 18 సంవత్సరాలు అతనికి 11 నెలల నుంచి వినబడటం లేదు. చెవిటి వాడు అని అందరూ ఎగతాళి చేస్తున్నారు. ఆ మాటకు మా బాబు చాలా బాధపడుతున్నాడు. దయచేసి దీనికి ఏ మందులు వాడాలో చెప్పండి. ఏ డాక్టర్ దగ్గరకు వెళ్ళాలో చెప్పండి. దీనికి పరిష్కారం చూపగలరు.

- ఒక పాఠకురాలు

మీ బాబుకు ఇంతకు ముందెప్పుడైనా చెవిలో చీము వచ్చిందా? వినికిడి లోపం క్రమేణా జరిగిందా? హఠాత్తుగా జరిగిందా? ఇలాంటి వివరాలు లేకుండా పరిష్కారం చెప్పడం వీలు పడదు. చెవుల్లో గుబిలి (CERUMEN) పేరుకుపోవడం వల్ల వినికిడి శక్తి తగ్గే అవకాశం ఉంది. ఇలాంటి కారణాలేవైనా వుంటే సులువుగా పరిష్కరించవచ్చు. వెంటనే ఇ.ఎన్.టి. సర్జన్ (చెవి, ముక్కు గొంతు డాక్టర్)ను సంప్రదించండి. వినికిడి శక్తిని పెంచే హియరింగ్ ఎయిడ్స్ (Hearing Aids) ను కూడా వాడవచ్చు.

ఆరోగ్య సలహాల కోసం ప్రశ్నలు పంపండి

చిరునామా :

సంపాదకులు,
ఆదివారం అనుబంధం,
ప్రజాశక్తి దినపత్రిక, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్,
హైదరాబాద్ - 20

✲ అంపశయ్య నవీన్

మంచి సినిమాల అడ్రస్సేది ?

"చలన చిత్రాలకిచ్చే జాతీయ అవార్డులను ప్రకటించారు కదా! ఒక్క తెలుగు సినిమా కూడా అవార్డుల లిస్టులో లేదేమిటండీ! దారుణం కదా!" అంటూ వచ్చాడు మిత్రుడు సాంబశివరావు.

"ఆశ్చర్యం ఏమీ లేదు - డబ్బు చేసుకోవాలన్న ధ్యాస తప్ప తెలుగు సినిమా దర్శకులకుగానీ, నిర్మాతలకు గానీ మంచి సినిమాలు నిర్మించి ప్రేక్షకుల అభిరుచులను పెంచాలన్న ధ్యాస లేనే లేదు!! అన్నాను నేను.

"ప్రేక్షకులు కోరుకున్న సినిమాలనే మేం నిర్మిస్తున్నామని నిర్మాతలంటున్నారు. ఈ మధ్య తెలుగు సినిమాకు చాలా మంచిరోజులొచ్చాయంటున్నారు కూడా. నిర్మించబడుతున్న సినిమాల్లో 50% సినిమాలు విజయవంతమవుతున్నాయట... అవార్డులు వస్తే ఏమిటి? రాకపోతే ఏమిటి? మాకైతే డబ్బులొస్తున్నాయి.. ప్రేక్షకుల్ని తృప్తి పరచే సినిమాలను నిర్మించగలుగుతున్నామని టాలీవుడ్ నిర్మాతలు మురిసిపోతున్నారు కదా..." అన్నాడు సాంబశివరావు.

"నిర్మాతలు మురిసిపోతున్నారన్నమాట నిజమే కావొచ్చు కానీ ప్రేక్షకులు తృప్తి పడుతున్నారంటే మాత్రం ఒప్పుకోవడం కష్టం. ఎందుకంటే తెలుగులో మంచి సినిమాలు రావడం లేదని బాధపడుతున్న నాలాంటి ప్రేక్షకులెందరో ఉన్నారు..."

"మీలాంటి మేధావుల కోసం మేం సినిమాలు తీయడం లేదు అంటున్నారు నిర్మాతలు... మీలాంటి ప్రేక్షకులెందరుంటారంటారు?"

"మేధావులు మాత్రమే మంచి సినిమాలు రావడం లేదని అనుకుంటున్నారనుకోవడం పొరపాటు. ఇదివరకెన్ని మంచి సినిమాలొచ్చాయి... వాటిని సాధారణ ప్రేక్షకులూ ఆదరించలేదా?" మల్లీశ్వరి, దేవదాసు, పెద్దమనుషులు, మిస్సమ్మ లాంటి పాతతరం సినిమాలనూ, శంకరాభరణం, సాగరసంగమం లాంటి మధ్యతరం సినిమాలను ప్రేక్షకులు ఎంతగా ఆదరించారో మనం చూళ్ళేదా? షో లాంటి ఈ మధ్య వచ్చిన సినిమాలను కూడా ప్రేక్షకులు ఆదరించారు కదా... ప్రేక్షకులు ఇలాంటి సినిమాలనే కోరుకుంటున్నారు కాబట్టి మేం ఇలాంటి సినిమాలనే నిర్మిస్తున్నామనడం హాస్యాస్పదం! మంచి కళాకారులెప్పుడూ ప్రేక్షకుల అభిరుచుల్ని ఉత్తమ స్థాయికి తీసుకెళ్ళడానికి ప్రయత్నించాలే తప్ప దిగజార్చకూడదు. ప్రతీ ప్రేక్షకుడిలోనూ ఒక నెగెటివ్ సైడ్, ఒక పాజిటివ్ సైడ్ ఉంటాయి. అంటే మంచిని ఇష్టపడే పార్శ్వం ఒకవైపూ, చెడును ఇష్టపడే పార్శ్వం మరోవైపూ ఉంటాయి. బహుళ ప్రచార సాధనమైన సినిమా మనిషిలోని మంచిని పెంచడానికి ప్రయత్నించాలి. కానీ ఇవ్వాళ్టి సినిమాలు మనిషిలోని చెడును మాత్రమే పెంచుతున్నాయనిపిస్తున్నది. యువతను ఆకర్షించడం కోసం నిర్మించబడుతున్న ఇవ్వాళ్టి సినిమాలను చూస్తోంటే నిజంగా భయమేస్తోంది. ఒకప్పుడు సినిమాల్లో హీరోలు ఆదర్శ పురుషులుగానూ, హీరోయిన్లు ఆదర్శస్త్రీలుగానూ కనిపించే వాళ్ళు. ఫస్ట్‌క్లాసులో పాసుకావడం, అబద్ధాలు చెప్పకపోవడం, ఇతరులకు హాని చెయ్యకపోవడం, పెద్దలమాట వినడం, త్యాగశీలత మొదలైనవి హీరోల లక్షణాలైతే, కట్టు జుట్టు విషయాల్లో సంప్రదాయబద్ధంగా నడుచుకోవడం, సహనశీలత, త్యాగశీలత, భర్తనూ, అత్తమామల్నీ గౌరవించడం మొదలైనవి హీరోయిన్ల లక్షణాలుగా ఉంటుండేవి. కానీ ఇవ్వాళ్టి సినిమాల్లోని హీరోలు నేను పరీక్షల్లో ఫెయిలయ్యానని చెప్పుకోవడాన్ని గొప్పగా భావిస్తున్నారు. చుట్టూ అల్లరి మూకల్ని పెట్టుకొని ఇవ్వాళ్టి హీరోలు కాలేజి లెక్చరర్లని, ప్రిన్స్‌పాల్‌ని, విద్యార్థిల్ని ఏడిపించడమే తన పనిగా పెట్టుకున్నారు. సినిమాల్లో కనిపించే ప్రిన్స్‌పాల్స్, లెక్చరర్లు సర్కస్‌లో కనిపించే బఫూన్లలా కనిపిస్తున్నారు. మన దర్శకులూ, నిర్మాతలూ వాళ్ళనాస్థాయికి దిగజార్చారు. వెకిలి వేషాలూ వేస్తూ, వెకిలి డైలాగులు చెబుతూ ప్రేక్షకులను నవ్వించడమొక్కటే నేటి సినిమాల్లో జరుగుతున్నది. కొన్ని డైలాగుల కోసమే కొన్ని సీన్స్‌ని సృష్టిస్తున్నారు. ఈ దృశ్యాలకూ, సినిమా కథకూ ఎలాంటి సంబంధం ఉండదు. అసలు ఈనాటి సినిమాల్లో కథలనేవి పూర్తిగా మరుగున పడిపోయాయి. నాలుగు హాస్య సన్నివేశాలు, నాలుగు ఫైట్‌సీన్స్ నాలుగు ఫారెన్‌లొకేషన్స్‌లో చిత్రీకరించబడిన సెక్సీ డ్యూయెట్లు, ఓ నాలుగు బూతు డైలాగులు... ఇవుంటే చాలు... మన సినిమాలు సక్సెసయిపోతున్నాయి. డైలాగుల విషయానికొస్తే... ఇప్పటి సినిమాల్లో మనం వింటున్న డైలాగుల్ని చూస్తే ఒళ్ళు జలదరిస్తుంది. బూతు మాటలనే వాటికివ్వాళ్ళ సినిమాల్లో చాలా పెద్ద పీట లభిస్తోంది. ఇక హీరోయిన్ విషయానికొస్తే అర్ధనగ్నంగా చూపుతున్నారు. మరో ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే మన సినిమాలకసలు సెన్సారింగ్ అనేది ఉందా? సెన్సార్ కమిటీ వారు ఈ సినిమాలను చూసే సెన్సార్ సర్టిఫికెట్ ఇస్తున్నారా? ఒకప్పుడు అంటే డెబ్భైలలోనూ, ఎనభైలలోనూ పారెలల్ సినిమాలనేవి (వీటినే ఆర్ట్ సినిమాలన్నారు... పారెలల్ సినిమాలనో, ఆర్ట్ సినిమాలనో అనడం కాకుండా వీటిని మంచి సినిమాలనడం సమజసంగా ఉంటుందేమో) విరివిగా వస్తుండేవి. వీటిని ప్రేక్షకులు ఆదరించారు కూడా. సత్యజిత్‌రే, మృణాల్‌సేన్, శ్యాంబెనెగళ్, అదూర్ గోపాలకృష్ణన్, గిరీష్ కర్నాడ్, గిరీష్ కాసర్‌వెల్లి లాంటి ఎందరో దర్శకులు నిర్మించిన సినిమాలను ప్రేక్షకులు ఆదరించారు. ఆ రోజుల్లో మంచి సినిమాలను చూసే అభిరుచిని ప్రేక్షకుల్లో పెంచడం కోసం ఫిల్మ్ సొసైటీలు బాగా పని చేశాయి. కానీ ఇప్పుడు పారలల్ సినిమాలనేవే రావడం లేదు. పారలల్ సినిమాలను నిర్మించడం ఒక నేరం అన్నట్టుగా చూస్తున్నారు మన నిర్మాతలూ, దర్శకులు. ఎప్పుడో ఒకసారి పరిశుభ్రమైన ప్రాణవాయువు లభించినట్టుగా 'మిస్టర్ అండ్ మిసెస్ అయ్యర్' లాంటి సినిమాలొస్తాయి' అన్నాను నేను.

ఏరువాక మరిచిన నేల

తొలకరి లేని క్షేత్రమది
ఏరువాక ఎరుగని నేల అది
మేఘాలు వలసపోయి
భూగర్భం ఎండిపోయి
సూర్యుడి తీక్షణ వీక్షణానికి
వడదెబ్బ మరణాల ఖాతాలో
వాళ్ళవి భారీ పెట్టుబడులు
తడిని వెతుక్కుంటూ పాడినేల
కూలిని వెతుక్కుంటూ ఆకలి వలసలు!
మోడువారిన గరిక
మోవుకై పరితపిస్తుంది
వొళ్ళు చిట్లిన వృద్ధకాలువ
కన్యరూపుకై కలవరిస్తుంది
రోహిణిలో బ్రద్దలైన రోళ్ళు
ఉపశమనానికి ఉవ్విళ్ళూరుతాయి
నోటు బుక్కుల్లో కాగితప్పడవలు
ప్రయాణానికి ఉరకలేస్తాయి
చినుకు రాలిన దాఖలా లేనిచోట
నాగళ్ళ తయారీ వుండదు.

కర్రు సరిపెళ్ళ ఆత్రుత
అటక దింపుళ్ళ హడావిడి వుండవు!
మబ్బు పడితే
మయూరాల నాట్యం
బట్ట తడితే
పిల్లల కేరింతలు
దుక్కి జల్లుకే
కర్షకుల ఆనంద హేలలు
కనువిందు చేసే సాధారణ దృశ్యాలు
కనిపించని అసాధారణ గడ్డ అది!
నాసిరకం విత్తులు
నకిలీ మందులు
కల్తీ ఎరువుల సమస్యలు లేని
ఎన్నడూ తడవని భూమి అది!
ఆకాశాన్ని చూస్తూ భూమి
భూమిని చూస్తూ ఆకాశం
మధ్యన డొక్కలు నింపని నేలపై
రెక్కలు ఆడని ప్రాంతమది!

- అడిగోపుల వెంకటరత్నమ్

మరో ఉద్యమం

నా దేశం
ఒక సుందర దృశ్యకావ్యం
పుటలు విప్పుతున్న కొద్దీ
ఎన్నో విషాద ఘట్టాల దర్శనం
ఘన చరిత్ర గల్గిన
సంఘటనల ఆదర్శం!
ఏకత్వంలో భిన్నత్వంగా
సాగుతున్న భారతీయత్వ కథ!
సహనానికి ప్రతీకలైన చోట
రక్తం పారుతుంది.
తీవ్రవాదంతో కాశ్మీర్ మండుతోంది.
దేశ వృక్షానికి పట్టిన
అవినీతి చీడ పురుగులు చేస్తున్న
అలజడికి అడ్డులేదు.
బుద్ధుని బోధనలతో విలసిల్లిన భూమి
అశోకుని ధర్మపాలనలో శాంతిని పూసిన భూమి
మత బాంబులతో దద్దరిల్లుతోంది.
నరమేధం సాగుతోంది
నా దేశం
ఒక సుందర దృశ్యకావ్యం
నాటి ఉద్యమాల్ని స్మరించుకుంటూ..
'వందేమాతరం'! వందేమాతరం!
నినాదాలతో మళ్ళీ
మరో ఉద్యమంసాగిద్దాం!
భారతీయుని గుండెనిండా
గూడుకట్టిన గీతం.
పోరాటానికి ఊతమిచ్చిన ఆయుధం!
సుందర దృశ్య కావ్యాన్ని కాపాడుకుందాం!!

- గోపగాని రవీందర్

* పుప్పాల కృష్ణమూర్తి

పిల్లలు చెప్పేది వినండి!...

"నాన్నా! మా టీచరేమో, నాకు గుడ్ పెట్టారు. యూనిట్ పరీక్షలో ఫస్టొచ్చానని, పార్వతి టీచర్ ఈ పెన్సిలిచ్చారు. నాన్నా" నేను ఆఫీసు నుండి రాగానే మా పాప తన నోట్సు, పెన్సిల్ చూపించింది.

"వెరీగుడ్ తల్లీ. ఎప్పుడూ నువ్విలాగే రాయాలమ్మా. అప్పుడు నీకు బోల్డు గుడ్‌లొస్తాయి. ఎప్పుడూ ఇలాగే ఫస్టు వచ్చావనుకో. గోల్డు మెడల్ కూడా వస్తుంది" ముద్దు పెడతూ అన్నాను. పాప కళ్ళల్లో ఆనందం విరిసింది.

పిల్లలు తమ టీచర్ల సంగతులు, తమ ఫ్రెండ్స్ విషయాలు, తమ తల్లిదండ్రులతోనే చెప్పుకుంటుంటారు. ఇలా చెప్పేప్పుడే మనం పిల్లల మాటలు శ్రద్ధగా వినాలి. దీంతో మన పిల్లల ప్రవర్తన ఎలా ఉందో తెలుసుకోగలుగుతాం. క్లాసులో తోటి పిల్లలు ఏడిపిస్తున్నారా? లేక తనే వాళ్ళను ఏడిపిస్తోందా? చదువులో వెనుకబడి బాధ పడుతోందా? అనే విషయాలను మనం ఆప్యాయంగా అడిగినప్పుడు పిల్లలేవీ దాచుకోకుండా చెబుతారు.

చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలు చెప్పేది వినరు. ఒకవేళ విన్నా "నీవన్నీ అబద్దాలే. చదవలేక వంకలు చెబుతున్నావు!" అంటూ తిట్టడం, కోప్పడ్డం చేస్తుంటారు. వీరికి టీచర్ చెప్పిందే వేదం. 'మీ వాడీ మధ్య హోంవర్కు చేయడం లేదండీ. సరిగా చదవటం లేదండీ' అని టీచర్స్ చెబుతుంటారు. తల్లిదండ్రులు వెంటనే, ఆవేశపడిపోకుండా, పిల్లల్ని కారణమడగాలి. చదవలేకపోతే ఎందుకు చదవడం లేదు? అర్థం గాకనా? టైం లేకనా? పాఠ్యపుస్తకాలు లేకనా? కారణాలు అడిగి తెలుసుకోవాలి. వెంటనే పిల్లలకున్న ఆ సమస్యల్ని తొలగించాలి. 'లెక్కలు అర్థం గావడం లేదు మమ్మీ' 'ఇంగ్లీషు టీచర్ బాగా కొడుతున్నారు.' ఇలా పిల్లలు తమ టీచర్ల విషయమై ఏదో ఒక ఫిర్యాదు అప్పుడప్పుడు చేస్తూనే ఉంటారు. పిల్లల మాటలు కొట్టివేయకుండా, తోటి పిల్లల్ని కూడా కనుక్కుని, నిజంగా ఏ టీచర్‌తోనైనా సమస్య ఉంటే, వెళ్ళి ఆ టీచర్‌తో కాని, హెడ్‌మాస్టర్‌తో గాని మాట్లాడాలి.

కులం, మతం, మీడియా, మనుషులు రకరకాల వికారాలు, మానసిక రుగ్మతలు స్వైర విహారం చేస్తున్న ప్రస్తుత స్థితిలో టీచర్లందరినీ, రాధాకృష్ణన్‌తోనో, మదర్‌థెరిస్సాతోనో పోల్చుకోలేం. ఎదిగే అమ్మాయిల్ని బుగ్గలు, తొడలు పిండి ఆనందం పొందే శాడిస్టు టీచర్లు కూడా పాఠాలు చెబుతున్న కాలమిది. అనేక మంది టీచర్లు ఇప్పటికీ 'పిల్లల్ని ఎంత ఎక్కువ కొడితే, అంత బాగా చదువుతారు' అనుకుంటుంటారు.

ఎప్పుడూ అల్లరి చేస్తూ, పక్క పిల్లల్ని వేధించి వేపుకు తినేవాళ్ళు, నోట్సు ఇవ్వకుంటే తంతానని బెదిరించే వాళ్ళు, క్లాసులు ఎగ్గొట్టి, సినిమాకో, క్రికెట్‌కో చెక్కేద్దామనుకునే పిల్లలు కూడా క్లాసుల్లో ఉంటుంటారు. అలాంటి వారిని సాధ్యమైనంత వరకూ క్లాసు టీచరే దారిలో పెడుతుంటాడు. అలాంటి పిల్లల్నుండి మన పిల్లలకు ఇబ్బందులెదురైనప్పుడు వెంటనే టీచర్‌నో, హెచ్‌ఎం.నో కలిసి తగిన చర్య తీసుకోవాలి.

అలాగే పిల్లలు జాలి, ధాతృత్వం ప్రదర్శించినప్పుడు మనం మెచ్చుకోవాలి తప్ప

చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలు చెప్పేది వినరు. ఒకవేళ విన్నా "నీవన్నీ అబద్దాలే. చదవలేక వంకలు చెబుతున్నావు!" అంటూ తిట్టడం, కోప్పడ్డం చేస్తుంటారు. వీరికి టీచర్ చెప్పిందే వేదం. 'మీ వాడీ మధ్య హోంవర్కు చేయడం లేదండీ. సరిగా చదవటం లేదండీ' అని టీచర్స్ చెబుతుంటారు. తల్లిదండ్రులు వెంటనే, ఆవేశపడిపోకుండా, పిల్లల్ని కారణమడగాలి. చదవలేకపోతే ఎందుకు చదవడం లేదు? అర్థం గాకనా? టైం లేకనా? పాఠ్యపుస్తకాలు లేకనా? కారణాలు అడిగి తెలుసుకోవాలి.

'నోట్సు కొనుక్కోమంటే, ఆకలైన పిల్లవాడికి డబ్బులిచ్చేస్తారా?" అని దండించకూడదు.

వారానికోసారైనా మీ పాప లేదా బాబును స్కూలు గురించి, సబ్జెక్ట్సు టీచర్స్, టీచింగ్ గురించిన విషయాలడిగి తెలుసుకోండి. ప్రేమగా అడిగితే పిల్లలు ఎన్ని కబుర్లు చెబుతారో...? ఒక్కసారి వాటిని శ్రద్ధగా వినండి. ఆ ఆనందం అద్భుతంగా ఉంటుంది.

❊ మొలకలపల్లి కోటేశ్వరరావు

వేష భాషలు

కిష్కింధ కీకారణ్యంలో నెమలి, జింక, కుందేలు స్నేహంగా వుండేవి. నెమలి తెలివిగలది. జింక, కుందేలు మాత్రం కొంత అమాయకంగా వుండేవి. ఇవి ఎప్పుడూ ఒకదాన్ని విడిచి ఒకటి వుండేవికావు.

సరైన ఆహారం దొరకక పొరుగు అరణ్యంనుంచి జంబులింగం అనే నక్క వరాహలింగం అనే ముళ్ల పంది ఈ అడవికి వచ్చాయి. జంబులింగం చాలా నాజూకుగా, నున్నటి వెంట్రుకలతో చూపులకు అందంగా ఆకర్షణీయంగా వుండేది. వరాహలింగం శరీరం నిండా ముళ్లతో మొరటుగా, భయంకరంగా వుండేది.

నెమలి, జింక, కుందేలు మిత్రత్రయానికి కొత్తగా వచ్చిన ఈ ఇద్దరు పరిచయమయ్యారు.

జంబులింగం గొప్ప గొప్ప మాటలు మాట్లాడేది. ఆ మాటలు రాజుగారి కోటనే దాటిపోయేలా వుండేవి.

'అహింసకు మించిన పరమధర్మం ప్రపంచంలోనే మరొకటి లేదు. అందరూ సుఖంగా వుండాలంటే శాంతి వుండాలి. శాంతి ఉంటేనే అందరూ సుఖంగా వుంటారు' అంది ఒక రోజు.

'ఏం శాంతి! ఎక్కడ శాంతి? చిన్న జంతువును పెద్ద జంతువు తినకుండా వుంటుందా? రాజ్యం అంతా ప్రశాంతంగా వుండాలంటే అసలు మాంసాహారమే లేకుండా వుండాలి. ఒకదానిని మరొకటి తినేటప్పుడు ఇక శాంతి ఎక్కడ? సుఖం ఎక్కడ' అంది వరాహలింగం.

'నువ్వు చాలా హింసావాదివి. నీలాంటి వారివల్లనే రోజు రోజుకీ హింస పెరిగిపోతోంది. అరాచకం ప్రబలుతోంది. సమాజానికి పట్టిన చీడవి నువ్వు' అని వరాహలింగంతో తగాదా పడింది జంబులింగం.

'నువ్వు మాంసాహారివి కాదా!' అని అడిగింది వరాహలింగం

'అయ్యో.... పచ్చి సాధుజంతువును నేను. శాకాహారం తప్ప మాంసం ఎన్నడూ ముట్టుకోను. నా కాలికింద నేను చూడకుండా చీమపడినా నా ప్రాణం విలవిలలాడుతుంది' అంది జంబులింగం అమాయకంగా.



మిత్రత్రయం సమక్షంలోనే ఇది జరిగింది. ఈ మాటలతో మిత్రులు ముగ్గురికీ జంబులింగం మీద మంచి అభిప్రాయం కలిగింది. తర్వాత నెమలికి మాత్రం ఎందుకో జంబులింగం ధోరణిమీద అనుమానం కలిగింది.

'జంబులింగాన్ని నమ్మకూడదనిపిస్తోంది నాకు. మనం దాన్ని ఒక కంట కనిపెట్టి వుండాలి' అంది నెమలి.

'నీవి అన్నీ అనుమానాలే! జంబులింగం ఎంతో మంచిది. ఒకరికి అపకారం చేయదు. వరాహలింగాన్ని మాత్రం నమ్మకూడదు' అన్నాయి జింక, కుందేలు.

'సరే చూద్దాం. కాలమే చెపుతుంది. మీరు మాత్రం జాగ్రత్తగా వుండండి' అంది నెమలి.

అనుమానం కలిగిన నెమలి జంబులింగాన్ని కనిపెట్టడం మొదలెట్టింది.

చీకటి పడడమే తరువాయి. జంబులింగం వేటకి బయలుదేరేది. దొరికిన చిన్న జంతువును చంపి తిని, విందు చేసుకునేది. క్రూరమృగాలు చంపి తిని వదిలిపెట్టిన జంతువుల కళేబరాలనుకూడా ఆవురావురంటూ ఆరగించేది.

నెమలి ఈ విషయాన్ని తన మిత్రులిద్దరికీ చెప్పింది. 'ఏమో! మాకు నమ్మకం కుదరడం లేదు' అని అవి నెమలి మాటలను కొట్టిపారేశాయి. జంబులింగం మాటలు వాటిని అంతగా ఆకర్షించాయి మరి.

ఒకరోజు మిత్రులు ముగ్గురూ కబుర్లు చెప్పుకుని చీకటిపడిన తర్వాత ఎవరి ఇళ్లకి వాళ్లు బయలుదేరారు. ఒక గుట్ట చాటున పొంచి వున్న జంబులింగం కుందేలు మీద పడి తినబోయింది. దాని బారినుంచి తప్పించుకున్న కుందేలు పరుగు లంకించుకుంది. తరుముకుంటూ వెంటబడింది జంబులింగం. ఇంతలో ఎక్కడినుంచో వచ్చిన వరాహలింగం తన ముళ్లతోనూ, ముట్టెతోనూ జంబులింగాన్ని పొడిచి తరిమికొట్టింది.

మరుసటి రోజు యథావిధిగా మిత్రులు ముగ్గురూ కలిశారు. రాత్రి జరిగిన సంఘటనను చెప్పింది కుందేలు. 'అంతే మరి! వేషాన్ని చూసి నమ్మకూడదు. మాటలు తియ్యగా వున్నా కొందరు తేనెపూసిన కత్తుల్లాగా వుంటారు. వేషభాషలకంటే స్వభావం ముఖ్యం. నల్లగా, వికృతంగా వుండేవాళ్ల స్వభావం మంచిగా వుండవచ్చు. ఎంతో అందంగా వుండేవాళ్ల స్వభావం క్రూరంగానూ వుండవచ్చు. అందువలన ఆకారాన్ని చూసి సదభిప్రాయం, దురభిప్రాయం ఏర్పరచుకోవడం సబబుకాదు' అని హితబోధ చేసింది నెమలి.

అప్పటినుంచీ అవి వేషభాషల్ని చూసి గౌరవం ఇవ్వడం, నమ్మకం ఏర్పరచుకోవడం మానుకున్నాయి.



క్విజ్-68

1. హర్షుడు ఈ వంశమునకు చెందినవాడు?
   ఎ.పుష్యభూతి బి. కుషాను
2. 'షేమ్' పుస్తక రచయిత ఎవరు?
   ఎ.సాల్మన్ రష్దీ బి. రవీంద్రనాథ్ టాగూర్
3. మహాత్మాగాంధీ స్థాపించిన ఆశ్రమం?
   ఎ. యోగాశ్రమము బి. సబర్మతి
4. మొదటిసారిగా నోబెల్ బహుమతి పొందిన భారతీయుడు?
   ఎ. బంకించంద్రచటర్జీ బి.రవీంద్రనాథ్‌టాగూర్
5. మాంచెస్టర్ దేనికి ప్రసిద్ధి?
   ఎ.వస్త్రములు బి.తినుబండారాలు
6. ఎస్కిమోల బహుళార్థసాధక జంతువు?
   ఎ. ధృవపుజింక బి. కుక్క
7. గాలిలో ఆక్సిజన్ నైట్రోజన్‌ల నిష్పత్తి?
   ఎ.1:4 బి. 2:4
8. కాలేయము స్రవించు రసము?
   ఎ.పైత్య రసము బి. లాలాజలము
9. ఇటలీలో ప్రవహించే నది...
   ఎ.పో
   బి.మిసిసిపి
10. ఈ ఫొటోలోని వ్యక్తి ఎవరు?
   ఎ.జానీ లీవర్
   బి. జానీ వాకర్

చుక్కల్లో చిక్కిన చిన్నారిపాప



చిన్నారి చిత్రకారులు



కె.చరిత, 4వ తరగతి, సెయింట్‌పాయిస్ గరల్స్ హై స్కూల్, రామ్‌నగర్, హైదరాబాదు.

ఎల్.బ్రహ్మానాయుడు, 10వ తరగతి, విశ్వశాంతి పబ్లిక్‌స్కూల్, చినకాకాని.



వి.బాల అంజన్ కుమార్, 10వ తరగతి, సరస్వతి విద్యాపీఠం, ప్రకాశం.

జి.సైదులు,
8వ తరగతి,
నాగర్‌కర్నూల్,
మహబూబ్‌నగర్.

దారంతో ఐస్‌ముక్కను లేపగలరా!



ఏంటి గతవారం బాలనేస్తాలు పేజీ అంతా చదివేశారా? అయితే ఈవారం మీకో మాంచి మేజిక్ చెప్తానన్నాగదా. మరి ఆ మేజిక్ ఏంటంటే... దారంతో మంచుముక్కను పైకి లేపడం. లేపలేరా? ఇలా అయితే ఎలా నేస్తాలూ... సరే నేనే చెప్పేస్తా.

ముందు మీరు ఒక ఐస్‌ముక్క సంపాదించండి. ఫ్రిజ్‌లో ఐస్ ముక్కయినా సరే. అలాగే ఒక గాజు గ్లాసు తీసుకోండి. అందులో సగానికి పైగా నీళ్లు పోయండి. పోశారా? ఇప్పుడు ఆ నీళ్లల్లో మీ దగ్గరున్న ఐస్‌గడ్డ వేయండి. అది పైకి తేలుతూ వుంటుంది. అవునా...! సరే ఇప్పుడు ఒక దారం ముక్క తీసుకుని ఐస్‌గడ్డకు తగిలేట్టుగా గ్లాసుమీద వేయండి. బొమ్మలో కనిపిస్తోందికదా. అలాగన్నమాట. వేశారా? ఇహ ఆ దారం పట్టుకుని పైకి లేపండి. లేపారా? మరి దానితోపాటు మంచుముక్కకూడా వచ్చిందా? రాలేదా? వ్వె...వ్వె...వ్వె... ఆ దారంతో పాటుగా మంచుముక్కని పైకి ఎలా లేపవచ్చో కూడా నేనే చెప్పేస్తాలే.

మనం తినే ఉప్పు తీసుకుని దారం మీద చల్లండి. ఏమైంది? కరిగిపోయిందా! ఆ... ఇప్పుడు చూడండి మంచుగడ్డ ఏం చేస్తుందంటే ఉప్పు నీటినికూడా గడ్డకట్టేలా చేస్తుంది. ఒకటిరెండు నిముషాల తర్వాత దారం ముక్కను పైకి లేపితే మంచు గడ్డకూడా లేస్తుంది. అంతే. వచ్చేవారం మరో మాంచి మేజిక్ చెప్పుకుందాం. మరి బాలనేస్తాలకోసం ఎదురుచూస్తారుగా!

మేజిక్! మేజిక్!!

సర్వే విశ్లేషణ

బాబు విధానాలకు ప్రజల్లో వ్యతిరేకత

(ప్రజాశక్తి స్పెషల్ డెస్క్)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనుసరిస్తున్న ప్రపంచబ్యాంక్ ఆదేశిత విధానాలను రాష్ట్ర ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రజాశక్తి నిర్వహించిన సర్వేలో తేలిన నిజాలు ఇవే. తొమ్మిది జిల్లాల్లో 6400 మంది అభిప్రాయాలు సేకరించగా రాష్ట్ర ప్రభుత్వ ప్రయివేటీకరణ విధానాల పట్ల ప్రజల్లో బాగా వ్యతిరేకత ఉన్నట్లు స్పష్టమైంది. ఆర్టీసీ బస్సులే కావాలని, విద్యుత్ సంస్థలను ప్రయివేటీకరించవద్దని హెచ్చు శాతం ప్రజలు కోరుతున్నారు. అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలలు, వైద్యకేంద్రాలు కావాలని కోరుతున్నారు. బడులు, అస్పత్రులను మెరుగుపరచాలని కూడా ప్రజలు కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్టీసి బస్సులు కావాలని **87.9** శాతం, విద్యుత్‌ను ప్రయివేటీకరించవద్దని **84.8** శాతం మంది కోరుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఆర్టీసి బస్సులను కోరేవారు **87.3** శాతం, విద్యుత్‌ను ప్రభుత్వమే నిర్వహించాలని కోరేవారు **83.4** శాతం ఉన్నారు. ప్రస్తుతం వసూలు చేస్తున్న విద్యుత్‌ఛార్జీలు కట్టగలుగుతున్నామని పట్టణ ప్రాంతాల్లో **9.3** శాతం మంది, గ్రామీణ ప్రాంతాల్లో **8.3** శాతం మంది మాత్రమే చెప్పారు. కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు ఇచ్చే విధానాన్ని **80** శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. కనీసవేతనాలు చట్టం రద్దు చేయడాన్ని **60** శాతం ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కాగా **34** శాతం మంది అసలు ఆ చట్టం ఉందనే విషయం తెలియదని చెప్పారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కలిపి చంద్రబాబు పాలన పట్ల అసంతృప్తి వ్యక్తం చేసినవారు **55** శాతం ఉన్నారు. ఈ ఐదేళ్లలో ఆర్థిక పరిస్థితి చితికిపోయిందని **69** శాతం చెప్పారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఈ విషయంలో ఏకీభావం వ్యక్తమైంది. ప్రజల ఆర్థిక పరిస్థితులు రాష్ట్రమంతటా దిగజారుతున్నాయని తేటతెల్లమైంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన అన్ని తరగతులు, వృత్తుల వారు కలిపి ప్రభుత్వ పథకాలు, రాష్ట్ర పరిపాలన గురించి వెలిబుచ్చిన అభిప్రాయాల పట్టికలు (శాతాల్లో).

రూరల్

ప్రశ్న	బాగుంది	బాగాలేదు	తెలియదు
కరువుకాలంలో ప్రభుత్వసాయం బాగుందా?	**24.7**	**68.8**	**6.5**
పొలాలకు నీరివ్వడంలో ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది?	**11.0**	**72.2**	**16.8**
పంటలకు 9 గంటలు కరెంటిస్తున్నారా?	**14.5**	**68.7**	**16.8**
మీగ్రామంలో అర్హులందరికీ పెన్షన్లు ఇస్తున్నారా?	**37.3**	**50.9**	**11.8**
రేషన్ బియ్యం తెచ్చుకుంటున్నారా?	59	38.5	2.5
ప్రభుత్వం నుండి ఏదైనా రుణం అందిందా?	15.9	82.7	1.4
గత ఐదేళ్లలో మీ ఇంట్లో ఎవరికైనా ఉద్యోగం వచ్చిందా?	6.8	92.6	0.5
ప్రభుత్వం మీకు ఇల్లుగాని ఇంటిస్థలంగాని భూమిగాని ఇచ్చిందా?	17.7	81.4	0.9
డ్వాక్రా వల్ల ఏమైనా ప్రయోజనం పొందారా?	22.7	70.7	6.6
మీ వూర్లో కులవివక్ష ఉందా?	26.5	69.4	4.1
ఆఫీసుల్లో లంచాలు లేకుండా పనులవుతున్నాయా?	21.6	61.1	17.3
ఆర్టీసి బస్సులు కావాలా?	ఆర్టీసి	ప్రయివేటు	తెలీదు
ప్రయివేటువి కావాలా?	*87.9*	*8.5*	*3.6*
కరెంటు ప్రయివేటు సంస్థలకు ఇస్తే అంగీకరిస్తారా?	8.2	84.8	7.1
కరెంటు ఛార్జీలు కట్టగలుగుతున్నారా?	8.3	83.4	9.3
సర్కారుబడులు కావాలా? ప్రయివేటువి కావాలా?	87.8	10.2	2.2.
ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం ఎలా ఉంది?	42.5	46.4	11.1
ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఛార్జీల వసూలు మంచిదా?	13.3	76.5	10.2
ఐదేళ్ల క్రితంతో పోలిస్తే మీ ఆర్థిక పరిస్థితి బాగుందా?	**28.7**	**68.9**	**2.3**
చంద్రబాబు ప్రభుత్వ పనితీరుపై సంతృప్తిగా ఉన్నారా?	**39.8**	**54.8**	**5.6**
మీ వూర్లో మద్యం అమ్మకాలు సమ్మతమేనా?	**2.4**	**91.3**	**6.3**

ఐదేళ్ల క్రితంతో పోలిస్తే మీ ఆర్థిక పరిస్థితి బాగుందా?



పంటలకు తొమ్మిది గంటలు కరెంటు ఇస్తున్నారా?



సర్వే విశ్లేషణ

పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఈ సేవా కేంద్రాలు బాగున్నాయని **33.4** శాతం మంది చెప్పగా, బాగాలేదని **14.6** శాతం చెప్పారు. **52** శాతం ప్రజలు అసలు వాటి గురించి తెలియదని చెప్పారు. హైదరాబాద్ నగరంలో మాత్రం ఈ సేవా కేంద్రాలు బాగున్నాయని **65.5** శాతం చెప్పగా, బాగాలేదని **7.5** శాతం చెప్పారు. వాటి గురించి తెలియదని **27** శాతం మంది చెప్పారు.

అర్బన్			
ప్రశ్న	అవును	లేదు	తెలీదు
మంచినీటి సరఫరా సక్రమంగా ఉందా?	**60.4**	**38.7**	**1.0**
విద్యుత్ సరఫరా సక్రమంగా ఉందా?	**82.0**	**17.4**	**0.6**
రేషన్ బియ్యం తెచ్చుకుంటున్నారా?	27.7	70.6	1.7
ప్రభుత్వం నుండి ఏదైనా రుణం అందిందా?	6.2	92.6	1.2
గత ఐదేళ్లలో మీ ఇంట్లో ఎవరికైనా ఉద్యోగం వచ్చిందా?	4.9	94.4	0.7
మీ ప్రాంతంలో పారిశుద్ధ్యం బాగుందా?	47.5	51.0	1.5
ప్రభుత్వం మీకు ఇల్లు గాని, ఇంటిస్థలంగానీ ఇచ్చిందా?	6.9	92.2	0.9
ప్రభుత్వ ఈ సేవా కేంద్రాలు బాగున్నాయా?	33.4	14.6	52
కనీసవేతనాల చట్టం రద్దు సరైనదేనా?	7.0	59.4	33.6
మీప్రాంతంలో కులవివక్ష ఉందా?	12.8	81.6	5.6
ఆఫీసుల్లో లంచాలు లేకుండా పనులవుతున్నాయా?	21.8	58.7	19.4
ఆర్టీసి బస్సులు కావాలా?	ఆర్టీసి	ప్రయివేట్	తెలీదు
ప్రయివేటు బస్సులు కావాలా?	*87.3*	*9*	*3.7*
కరెంటు ప్రయివేటు సంస్థలకు ఇస్తే అంగీకరిస్తారా?	10.7	83.4	5.9
కరెంటు ఛార్జీలు కట్టగలుగుతున్నారా?	9.3	81.5	9.3
సర్కారు బడులు కావాలా? ప్రయివేటువి కావాలా?	80.5	17.2	2.3
ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం ఎలా ఉంది?	బావుంది	బాగాలేదు	తెలీదు
	29.2	57.1	13.7
ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఛార్జీల వసూలు మంచిదా?	15.5	75.7	8.8
ఐదేళ్ల క్రితంతో పోలిస్తే మీ ఆర్థిక పరిస్థితి బాగుందా?	**27.7**	**68.8**	**3.5**
చంద్రబాబు ప్రభుత్వ పనితీరుపై	సంతృప్తి	అసంతృప్తి	తెలీదు
సంతృప్తిగా ఉన్నారా?	**37.5**	**55.5**	**7**
కాంట్రాక్ట్ పద్ధతిపై ఉద్యోగాలివ్వడం సమ్మతమేనా?	**10.8**	**79.6**	**9.6**

మీ ప్రాంతంలో పారిశుద్ధ్యం బాగుందా?

బాగుంది 47.5　　బాగాలేదు 51　　చెప్పలేం 1.5



కరువులో ఆదుకోని సర్కార్

రాష్ట్రంలో కరువు విలయతాండవం చేసినపుడు ప్రభుత్వం నుండి ఎటువంటి సాయం అందలేదని, పనులు కల్పించలేదని 69 శాతం మంది గ్రామీణ ప్రజలు అభిప్రాయపడ్డారు. పొలాలకు నీరివ్వడంలో ప్రభుత్వం సమర్థవంతంగా ఉన్నదని 11 శాతం ప్రజలు చెప్పగా రైతులు మాత్రం13.5 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాల వారీగా చేస్తే కరీంనగర్‌లో ఎక్కువగా 28.6 శాతం రైతులు నీటి సరఫరా పట్ల సంతృప్తిగా ఉన్నారు. విజయనగరం రైతులు కేవలం 5.3 శాతమే నీటి సరఫరా బాగుందని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా రైతులు 6.5 శాతం బాగుందని చెప్పగా, ప్రకాశంలో 21.2, తూర్పుగోదావరిలో 18.9, ఖమ్మంలో 11.4 శాతం మాత్రమే నీటిసరఫరా పట్ల సంతృప్తి వెలిబుచ్చారు. గడచిన ఎనిమిదేళ్ళలో అదనంగా సాగునీరిచ్చినది, ఆయకట్టు స్థిరీకరించినది 15 లక్షల ఎకరాలుందని ప్రభుత్వం చెప్పుకునేది ఒట్టి ప్రచారానికేనని రైతుల మనోభావాలు తేటతెల్లం చేస్తున్నాయి.

ప్రశ్న		అవును/ బాగుంది	కాదు/ బాగాలేదు	తెలీదు
కరువుకాలంలో ప్రభుత్వ సాయం బాగుందా?	దళితులు	24.4	71.2	4.4
పొలాలకు నీరివ్వడంలో ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది?	రైతులు	13.5	81.1	5.4
పంటలకు 9 గంటలు కరెంట్ ఇస్తున్నారా?	రైతులు	16.4	77.4	6.2
మీ గ్రామంలో అర్హులందరికీ పెన్షన్లు ఇస్తున్నారా?	ఉద్యోగులు	32.1	45.2	22.6
	కార్మికులు	36.0	56.4	7.8
	వృత్తిదారులు	36.0	52.8	11.2
రేషన్ బియ్యం తెచ్చుకుంటున్నారా?	దళితులు	66.8	31.9	1.3
	గిరిజనులు	68.5	27.6	3.8
	బీసీలు	62.7	35.0	2.3
	అగ్రవర్ణాలు	45.3	51.2	3.5
	మైనారిటీలు	56.4	42.0	1.7
గత ఐదేళ్ళలో మీ ఇంట్లో ఎవరికైనా ఉద్యోగం వచ్చిందా?	దళితులు	7.3	92.4	0.3
	గిరిజనులు	7.7	90.9	1.4
	బీసీలు	7.3	92.2	0.5
	అగ్రవర్ణాలు	6.1	93.3	0.6
	మైనారిటీలు	5.5	94.2	0.3
ప్రభుత్వం మీకు ఇల్లు గాని ఇంటి స్థలం గాని భూమి గాని ఇచ్చిందా?	మహిళలు	20.8	67.1	12.0
డ్వాక్రా వల్ల మీకు ఏదైనా మేలు జరిగిందా?	మహిళలు	27.4	56.6	16.0
మీ వూర్లో కులవివక్ష ఉందా?	దళితులు	35.9	61.0	3.1
	గిరిజనులు	29.3	66.9	3.8
	బీసీలు	25.6	71.0	3.4
	అగ్రవర్ణాలు	20.8	73.8	5.4
ఆఫీసుల్లో లంచాలు లేకుండా పనులు అవుతున్నాయా?	ఉద్యోగులు	26.9	61.1	12.0
	వ్యాపారులు	17.7	65.0	17.3
	రైతులు	22.3	62.9	14.8
	కార్మికులు	21.8	58.3	19.8
	వృత్తిదారులు	19.6	58.4	22.0
కరెంటు ఛార్జీలు కట్టగలుగుతున్నారా?	ఉద్యోగులు	16.1	83.3	0.6
	వ్యాపారులు	15.0	83.6	1.3
	రైతులు	9.5	88.7	1.8
	కార్మికులు	6.3	89.5	4.2
	వృత్తిదారులు	6.0	91.5	2.5
	దళితులు	7.4	90.0	2.6
	గిరిజనులు	6.6	87.8	5.6
	బీసీలు	8.9	88.7	2.4
	అగ్రవర్ణాలు	11.1	87.3	1.6
	మైనారిటీలు	7.7	91.2	1.1

కరువు కాలంలో ప్రభుత్వ సహాయం సంతృప్తికరంగా ఉందా?



పొలాలకు నీరివ్వడంలో ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది?



మీ గ్రామంలో అర్హులందరికీ పెన్షన్లు ఇస్తున్నారా?



మద్యం అమ్మకాలు మీకు సమ్మతమేనా?
సమ్మతమే 2.4
కాదు 91.3
చెప్పం 6.3

		బాగుంది	బాగాలేదు	తెలీదు
ప్రభుత్వ అసుపత్రుల్లో వైద్యం ఎలా ఉంది?	ఉద్యోగులు	40.4	48.4	11.2
	వ్యాపారులు	35.1	51.1	13.8
	రైతులు	41.5	46.5	12.0
	కార్మికులు	43.8	46.4	9.8
	వృత్తిదారులు	48.9	39.4	11.7
	దళితులు	46.0	46.4	7.6
	గిరిజనులు	32.8	53.3	13.9
	బీసీలు	45.0	43.5	11.4
	అగ్రవర్ణాలు	38.8	46.7	14.4
	మైనారిటీలు	41.7	51.1	7.2
ప్రభుత్వ అసుపత్రుల్లో ఛార్జీలు వసూలు మంచిదా?	ఉద్యోగులు	17.4	77.1	5.5
	వ్యాపారులు	14.2	76.5	9.3
	రైతులు	14.7	74.1	11.2
	కార్మికులు	10.2	79.0	10.9
	వృత్తిదారులు	12.7	74.6	12.8
	దళితులు	9.0	82.1	8.8
	గిరిజనులు	8.7	80.4	10.8
	బీసీలు	15.2	74.3	10.4
	అగ్రవర్ణాలు	14.9	74.3	10.8
	మైనారిటీలు	13.9	76.1	10.0
ఐదేళ్ళ క్రితంతో పోలిస్తే మీ ఆర్థికపరిస్థితి బాగుందా?	ఉద్యోగులు	52.7	44.1	3.2
	వ్యాపారులు	28.0	70.7	1.3
	రైతులు	26.2	71.6	2.3
	కార్మికులు	20.8	77.1	2.1
	వృత్తిదారులు	26.4	71.1	2.5
	దళితులు	29.3	68.9	1.8
	గిరిజనులు	28.1	71.1	2.8
	బీసీలు	28.6	69.0	2.4
	అగ్రవర్ణాలు	30.2	67.2	2.6
	మైనారిటీలు	25.9	72.2	1.9
చంద్రబాబు ప్రభుత్వ పనితీరుపై మీరు సంతృప్తిగా ఉన్నారా?	ఉద్యోగులు	39.9	52.6	7.6
	వ్యాపారులు	41.2	54.0	4.9
	రైతులు	43.9	51.6	4.5
	కార్మికులు	37.5	56.8	5.9
	వృత్తిదారులు	39.9	54.7	5.4
	నిరుద్యోగులు	34.3	59.7	6.0
	దళితులు	35.5	59.4	5.1
	గిరిజనులు	35.0	58.0	7.0
	బీసీలు	41.1	53.0	5.9
	అగ్రవర్ణాలు	43.4	51.2	5.4
	మైనారిటీలు	37.8	57.5	4.7
మీ వూర్లో మద్యం అమ్మకాలు మీకు సమ్మతమేనా?	ఉద్యోగులు	6.1	92.3	1.7
	వ్యాపారులు	0.0	93.8	6.2
	రైతులు	6.5	91.3	2.2
	కార్మికులు	5.4	92.1	2.5
	వృత్తిదారులు	8.0	90.1	1.9
	దళితులు	5.2	92.2	2.6
	గిరిజనులు	4.1	89.0	6.8
	బీసీలు	6.2	92.2	1.6
	అగ్రవర్ణాలు	7.4	90.5	2.2
	మైనారిటీలు	7.5	90.0	2.5
సర్కారు పాఠశాలలు కావాలా? ప్రయివేటువి కావాలా?		సర్కారు	ప్రయివేటు	తెలియదు
	ఉద్యోగులు	89.2	9.3	1.5
	వ్యాపారులు	81.3	16.9	1.8
	రైతులు	85.8	12.4	1.7
	కార్మికులు	88.3	8.4	3.2
	వృత్తిదారులు	87.8	9.5	2.7
	దళితులు	90.7	7.3	2.0
	గిరిజనులు	88.5	8.4	3.1
	బీసీలు	87.7	10.1	2.2
	అగ్రవర్ణాలు	85.0	12.6	2.3
	మైనారిటీలు	86.8	11.6	1.7

దిగజారిన ఆర్థిక పరిస్థితికి దర్పణం పట్టణ జీవనం

పట్టణాల్లో దిగజారిన ఆర్థిక పరిస్థితులను ప్రజాశక్తి సర్వే దర్పణం పట్టింది. ప్రభుత్వం వసూలు చేస్తున్న విద్యుత్ బిల్లులను చెల్లించలేకపోతున్నామని 81.5 శాతం మంది చెప్పగా, కట్టగలుగుతున్నామని మొత్తంమీద 9.3 శాతం మాత్రమే చెప్పారు. ఉద్యోగులు 13, వ్యాపారులు 12.2, కార్మికులు 9.1, వృత్తిదారులు 6.1, మైనారిటీలు 5.3 శాతం మాత్రమే విద్యుత్ బిల్లులు కట్టగలుగుతున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువు బాగుండటంలేదని అంటూనే సామాజిక తరగతులు, వృత్తులతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ బడులే కావాలని అందరూ ఏకగ్రీవంగా కోరారు. సర్కార్ బడుల చదువులను మెరుగుపర్చాలని కోరుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యాన్ని మెరుగుపర్చాలని కోరుతూ వాటిలో ఫీజులు వసూలు చేయరాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈఐదేళ్ళలో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయని పట్టణాల్లో ఉద్యోగుల్లో 40 శాతం, వ్యాపారుల్లో 33.7 శాతం, వృత్తిదారుల్లో 20.7 శాతం, మైనారిటీల్లో 19.1 శాతం మాత్రమే చెప్పారు. చంద్రబాబు పాలన బాగుందని పట్టణాల్లో ఉద్యోగులు 41.5, వ్యాపారులు 41.7, కార్మికులు 30.7, మైనారిటీలు 40.9, అగ్రవర్ణాలు 39.6, బీసీలు 39.4, దళితులు 30.1, గిరిజనులు 29.6 మాత్రమే చెప్పారు. పట్టణ ప్రాంతవాసులు తరగతులు, వృత్తి,వ్యాపార, కార్మికవర్గాల వారీగా ప్రభుత్వ విధానాలపై అభిప్రాయాలు(శాతాల్లో).

పట్టణవాసుల అభిప్రాయాలు

ప్రశ్న		అవును మంచిది	లేదు కాదు	తెలీదు
రేషన్ బియ్యం తెచ్చుకుంటున్నారా?	దళితులు	29.7	68.6	1.7
ప్రభుత్వం నుండి ఏదైనా రుణం అందిందా?	కార్మికులు	5.8	94.2	0.0
	వృత్తిదారులు	14.8	84.9	0.3
గత ఐదేళ్లలో మీ ఇంట్లో ఎవరికైనా ఉద్యోగం వచ్చిందా? 	దళితులు	3.9	95.8	0.2
	గిరిజనులు	9.2	89.0	1.8
	బీసీలు	4.4	95.1	0.5
	అగ్రవర్ణాలు	6.1	92.7	1.2
	మైనారిటీలు	3.1	95.9	0.9
ప్రభుత్వం మీకు ఇల్లు గాని ఇంటిస్థలం గాని ఇచ్చిందా?	దళితులు	8.6	91.4	0.0
	గిరిజనులు	13.9	86.1	0.0
	బీసీలు	9.4	89.5	1.1
	మైనారిటీలు	1.6	96.9	1.6
ఈ సేవాకేంద్రాలు బాగున్నాయి 33.4 బాగలేవు 14.6 తెలియదు 52	ఉద్యోగులు	49.7	12.6	37.6
	వ్యాపారులు	35.3	14.0	50.7
	కార్మికులు	25.7	14.0	60.3
	వృత్తిదారులు	14.9	14.5	70.6
కనీసవేతనాల చట్టం రద్దు సబబేనా? సరైందే 7 సరైందికాదు 59.4 చెప్పలేం 33.6 	ఉద్యోగులు	7.7	74.6	17.7
	వ్యాపారులు	9.7	53.2	37.1
	కార్మికులు	4.4	56.3	39.3
	నిరుద్యోగులు	7.2	55.1	37.7
మీ ప్రాంతంలో కులవివక్ష ఉందా? ఉంది 12.8 లేదు 81.6 చెప్పలేం 5.6 	దళితులు	22.7	73.1	4.2
	గిరిజనులు	20.4	75.9	3.7
	బీసీలు	11.2	85.4	3.4
	అగ్రవర్ణాలు	10.1	83.1	6.8
ఆఫీసుల్లో లంచాలు లేకుండా పనులు అవుతున్నాయా?	ఉద్యోగులు	22.9	64.3	12.7
	వ్యాపారులు	18.0	63.4	18.5
	కార్మికులు	23.8	53.2	23.0
	వృత్తిదారులు	23.5	56.1	20.3
	నిరుద్యోగులు	20.2	57.5	22.3

		అవును	లేదు	తెలీదు
కరెంటుఛార్జీలు కట్టగలుగుతున్నారా? 	ఉద్యోగులు	13.0	86.4	0.6
	వ్యాపారులు	12.2	87.6	0.2
	కార్మికులు	9.1	86.3	4.7
	వృత్తిదారులు	6.1	92.6	1.3
	దళితులు	9.6	88.5	2.0
	గిరిజనులు	9.3	85.2	5.6
	బీసీలు	8.7	89.3	2.1
	అగ్రవర్ణాలు	15.0	84	1.0
సర్కారు బడులు కావాలా? ప్రయివేటివి కావాలా? 		సర్కార్	ప్రైవేటు	తెలీదు
	కార్మికులు	85.2	12.5	2.3
	వృత్తిదారులు	87.7	10.6	1.6
	నిరుద్యోగులు	78.9	18.6	2.5
	దళితులు	90.9	7.8	1.2
	గిరిజనులు	81.3	15.9	2.8
	అగ్రవర్ణాలు	70.4	26.5	3.1
	మైనారిటీలు	85.3	12.5	2.2
ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యం బాగుందా? 		బాగుంది	బాగాలేదు	తెలియదు
	ఉద్యోగులు	27.3	58.8	13.9
	వ్యాపారులు	28.2	55.1	16.7
	కార్మికులు	31.7	55.8	12.5
	వృత్తిదారులు	35.5	54.5	10.0
	దళితులు	28.2	60.3	11.5
	గిరిజనులు	23.9	67.0	9.2
	అగ్రవర్ణాలు	24.8	56.7	18.6
	బీసీలు	30.9	54.6	14.5
	మైనారిటీలు	35.6	57.2	7.2
ప్రభుత్వాసుపత్రుల్లో ఛార్జీలు మంచిదా? 		మంచిది	కాదు	తెలీదు
	ఉద్యోగులు	22.7	70.8	6.5
	కార్మికులు	8.1	81.1	10.8
	వృత్తిదారులు	16.8	77.1	6.1
	దళితులు	9.6	83.6	6.9
	గిరిజనులు	4.7	89.7	5.6
	బీసీలు	15.1	74.9	10.1
	అగ్రవర్ణాలు	21.4	68.3	10.3
	మైనారిటీలు	16.3	77.1	6.6
ఐదేళ్ళ క్రితంతో పోలిస్తే మీ ఆర్థికపరిస్థితి బాగుందా?		బాగుంది	బాగాలేదు	తెలీదు
	ఉద్యోగులు	40.5	57.2	2.3
	వ్యాపారులు	33.7	62.4	3.9
	కార్మికులు	20.7	78.1	1.2
	వృత్తిదారులు	23.5	72.6	3.9
	దళితులు	23.3	73.3	3.4
	గిరిజనులు	23.9	71.6	4.6
	బీసీలు	29.6	67.2	3.2
	అగ్రవర్ణాలు	33.1	63.0	3.9
	మైనారిటీలు	19.1	77.5	3.4
చంద్రబాబు ప్రభుత్వం పట్ల సంతృప్తిగా ఉన్నారా?		సంతృప్తి	అసంతృప్తి	తెలీదు
	ఉద్యోగులు	41.5	51.4	7.1
	వ్యాపారులు	41.7	52.0	6.3
	కార్మికులు	30.7	64.3	5.0
	వృత్తిదారులు	39.0	51.9	9.0
	నిరుద్యోగులు	39.4	54.9	5.7
	దళితులు	30.1	63.5	6.4
	గిరిజనులు	29.6	61.1	9.3
	బీసీలు	39.4	53.8	8.8
	అగ్రవర్ణాలు	39.6	51.3	9.1
	మైనారిటీలు	40.9	55.3	3.8
కాంట్రాక్ట్ ఉద్యోగాలు సమ్మతమేనా? సమంజసమే 10.8 కాదు 79.6 చెప్పలేం 9.6 		సమ్మతమే	కాదు	తెలీదు
	ఉద్యోగులు	12.5	85.4	2.1
	వ్యాపారులు	7.9	81.6	10.5
	కార్మికులు	9.8	75.4	14.8
	వృత్తిదారులు	14.1	64.7	21.2
	నిరుద్యోగులు	7.3	85.4	7.3
	దళితులు	7.6	83.5	8.9
	గిరిజనులు	0.0	69.6	30.4
	బీసీలు	20.4	68.4	11.2
	అగ్రవర్ణాలు	0.0	89.5	10.5
	మైనారిటీలు	2.8	94.4	2.8

క్విజ్ 67 జవాబులు

1. చెరకు 2. లాల్‌బహదూర్‌శాస్త్రి 3. చైనా 4. ఎవరెస్టు 5. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ 6. హేగ్ 7. గ్రాఫైట్ 8. ఊబినేల 9. బ్లీచింగ్ పౌడర్ 10. సీతారాం ఏచూరి

క్విజ్ 66కి సరైన సమాధానాలు రాసిన వారు :

వి.యేసేబు, 10వ తరగతి, **టి. వెంకటేశ్వర్లు**, 9వ తరగతి, యర్రగొండపాలెం, ప్రకాశం. **కాలువ శ్రీ అనూహ్య**, 4వ తరగతి, బ్రాడీపేట, గుంటూరు. **పూనూరి వీర నారాయణరెడ్డి**, 10వ తరగతి, బివిసుబ్బయ్య స్కూల్, పేర్నమిట్ట, ప్రకాశం. **కె.ప్రదీప్**, 10వ తరగతి, చౌకచర్ల, నెల్లూరు. **పాండురంగారావు. వి**, 9వ తరగతి, నల్గొండ. **బి.శ్రీనాథ్‌రెడ్డి**, అల్లూరు, నెల్లూరు.

కలం స్నేహం

పేరు: బి.శివకుమార్,
వయసు : 12సం॥
చదువు :8 వతరగతి
హాబీలు : క్రికెట్, క్యారమ్స్ ఆడడం, బబుల్‌గమ్ నమలడం, డ్రాయింగ్ వేయడం, ఫ్రెండ్స్‌తో ఎక్కువసేపు మాట్లాడడం.
పూర్తి చిరునామా : బి.శివకుమార్, 9వ తరగతి, రాజేంద్రనగర్, రంగారెడ్డి.

పేరు: శ్రీకాంతు,
వయసు : 8 సం॥
చదువు :4 వతరగతి
హాబీలు : క్రికెట్, కోకో, కబడ్డి ఆడడం, డ్రాయింగ్ వేయడం, పాటలు పాడడం, టీవీ చూడడం.
పూర్తి చిరునామా :శ్రీకాంతు, సన్నాఫ్ శ్రీనివాసరావు, రాహుల్ స్కూల్, ప్రకాశం.

పేరు: ఎస్‌కెఎమ్. బాషా,
వయసు : 14 సం॥
చదువు :9 వతరగతి
హాబీలు : మంచివారితో స్నేహం చేయడం.
పూర్తి చిరునామా : ఎస్‌కెఎమ్. బాషా, కేరాఫ్ 13.200, ఆర్.ఎల్.టి.ఎస్‌టి, కడప- 516001.

పొన్నగంటికూర

బీర్బల్ ప్రతిరోజూ పాదుషాను అంతఃపురంలో కలిశాకే సభకు వచ్చేవాడు. అక్బర్ రోజూ 'భోజనం అయిందా? ఏమిటి శాకాలు?' అని బీర్బల్‌ను అడుగుతుండేవారు. అందుకు బీర్బల్ ఆ రోజు తమ ఇంట్లో వండిన కూరలు చెప్తుండేవాడు. ఓసారి చక్రవర్తి ఇలా అడిగారు 'ఏం బీర్బల్! రోజూ పొన్నగంటి కూర చెప్తున్నావు. పొన్నగంటికూరలో అంత మహాత్మ్యముందా? లేక చౌకగా దొరుకుతుందికదా అని కొని తింటున్నారా?' అని ప్రశ్నించారు.

బీర్బల్ నవ్వుతూ 'ఆ కూర ఆరోగ్యానికి మంచిది ప్రభూ' అని చెప్పాడు. కాని బీర్బల్ పొన్నగంటికూరను వరుసగా అన్ని రోజులపాటు తినడానికి మరో కారణం వుంది. అదేంటంటే ఆయనకు చూపు తగ్గడంతో వైద్యులు ఆ కూరను వరుసగా నలభై రోజులు తినమని సూచించారు. అందువలన బీర్బల్ కుమార్తె అన్ని రోజులపాటు వండిపెట్టింది.

ఆ తర్వాత కొన్నాళ్లకు పాదుషాకు కొంచెం చూపు మందగించింది. రాజవైద్యులు తమశక్తికొద్దీ ప్రయత్నించారు. కాని ఆయనకు సరైన దృష్టి రాలేదు. బీర్బల్ తన అనుభవాన్నిబట్టి పాదుషాకు పొన్నగంటికూర ద్వారా చూపును సరిచేయాలని అనుకున్నాడు. కానీ ఆ కూరంటే చక్రవర్తికి చిన్నచూపని తెలుసు. అయినా ప్రయత్నం చేద్దామనుకున్నారు. చక్రవర్తి దగ్గరకు వెళ్లి 'ప్రభూ! నాకు తెలిసిన మాంచి వైద్యుడు మొన్న కలిశాడు. మీ గురించి చెప్పాను. ఆయన ఒక ఔషధం ఇస్తానన్నారు. దాన్ని 40 రోజులపాటు క్రమం తప్పకుండా వేసుకోవాలని చెప్పారు. మరి మీరు సిద్ధమేనా?' అనడిగాడు. దానికాయన సరేనన్నాడు. ఆనాటినుంచి నలభై రోజులపాటు రోజూ పొన్నగంటికూరను వండించి ముద్ద చేయించి తీసుకొచ్చి ఇచ్చాడు బీర్బల్. అక్బర్ మహారాజుగారు దాన్ని పొద్దున్నే రొట్టెలోగాని, భోజనంలోగాని కలుపుకుని తినేవారు. ఆ తర్వాత ఆయన కంటి చూపు మెరుగైంది. ఆయన పట్టరాని సంతోషంతో 'బీర్బల్! నా కంటి చూపు మెరుగుపరచిన ఆ వైద్యులను నా దగ్గరకు పిలిపించు. వారిని సన్మానించాలని వుంది' అన్నాడు. దానికి బీర్బల్ చేతులు జోడించి తాను చేసినదంతా వివరించి చెప్పాడు. అప్పుడు మహారాజుగారు బీర్బల్‌ను సత్కరించారు.

నోబెల్ శాంతి బహుమతి గ్రహీత

మదర్‌థెరిసా 1979 నోబెల్ శాంతి పురస్కారం పొందారు. అనాథలకు అపూర్వ ప్రేమ, ఆప్యాయత చూపి సంరక్షణ, సేవ చేసినందుకుగాను ఆమెకు ఆ బహుమతి లభించింది. ఆమె అసలు పేరు ఆగ్నీస్ గోన్‌హా బొజాషియు. తన 18వ ఏట మిషనరీ సేవ కోసం కలకత్తా వచ్చి నన్‌గా మారిపోయింది. 1950లో స్వంత 'మిషనరీ ఆఫ్ ఛారిటీ'ని ప్రారంభించి అనాథ సేవకు అంకితమైన మహనీయురాలు. 1910వ సంవత్సరంలో జన్మించిన ఆమె1997వ సంవత్సరంలో మరణించారు.

పదాల పదనిసలు

ఒక్క అక్షరం కలపండి

?	ని
	లక
	సుపు
	కోడి
	గలు
	లుగు

గతవారం జవాబులు

స	సుగుడ
	వతి
	మస్తం
	గం
	వరణ
	మస్య

* రుక్మిణి

హెల్త్ టూరిజం



ఆ దినం ప్రముఖ దినపత్రికల్లో వెలువడిన ప్రకటన అందర్నీ కలవర పరిచింది - గుంపులు గుంపులుగా జనం దాని గురించే చర్చలు చేయడం మొదలు పెట్టారు. పైగా అది గవర్మెంటు... చంద్రబాబుగారి సంతకం... అబ్బో... ప్రకటనాయె! అందులోనూ అది నిరుద్యోగ జనాల ఉపాధి అవకాశాలకూ... ఆరోగ్య ఫలాలకూ చెందడం వల్లనైతేనేమీ... విదేశీ మారక ద్రవ్యపు రాబడి జోరువల్ల నైతేనేమీ సంచలనమే కలిగించింది. రావిచెట్టు చప్టామీద దాన్ని పూరాగా చదివిన జక్కులోడు చంకలెగరేశాడు - మహసంబర పడిపోతున్నాడు... ఈ దెబ్బకే 'స్వర్ణాంధ్ర' చచ్చినట్లు వచ్చినట్లేనని ఈలేశాడు.

"యాద్గిరన్నా అనలు మన పూర్వీకులందరూ డాక్టర్లేనే! మనవే మన తాటాకు పుస్తకాల్ని అటకల మీద పెట్టినం... అమెరికోడు వాట్నుంచి బోల్డంత లాభం పొందుడాయె!" అని లొటికెలేశాడు. పేపర్నిండా 'హెల్త్' అనీ... మన ప్రాచీన పద్ధతుల్లో అన్ని రకాల రోగాలకూ ఈ గోళీలు... గొట్టాలు గొడుగులు లేకుండా ఒక్క దెబ్బకే నివారణ చేసే పథకాలు... ఊరు ఊరునా కేంద్రాలు తెరిచి పారేస్తున్నారు.

"అవ్రన జక్కులోడా...ప్రపంచం నిండా పెరిగే జనాభాతో బాటే రకరకాల రోగాలు పెరిగిపోతున్నాయిర... రకరకాల మందులు కనిపెట్టలేక డాక్టర్లు తలలు బాదుకుంటున్నారాయె... అబ్బో... ఈ పని చాలా బాగుందిర..." అని మల్లేశు ఆనంద పడిపోయాడు.

"మొత్తం పద్నాలుగు కార్పొరేట్ ఫైవ్‌స్టార్ ఆసుపత్రుల్లో ముందుగా ఈ 'ప్రాచీన వైద్యం' విదేశీ రోగులకు... అందులో ఆయుర్వేదం... యునానీ... ఆకర్షణీయమైన తగ్గింపులు... సేనలు.. ఇతేంట్రా" మల్లేశు బిత్తరపడి అడిగాడు.

"మన మంత్రులకు తలకాయ నొప్పి వచ్చినా... నడుం పట్టుకున్నా ఏ స్విట్జర్లాండుకో... లండన్ అమెరికాలకో పోయి ఓ రెండు నెల్లు... బాగు చేసుకునే టోల్లు... భార్యా పిల్లలూ... అల్లుళ్ళూ... అందరూ గవర్మెంటు ఖర్చుతో విమానాలెక్కేవారు. అట్ల మన ఈ డబ్బుతోనే ఆ దేశాలన్నీ బాగా ముందుకు పోతున్నాయని గమనించే మన గవర్మెంటు గీ పథకం పెట్టిందన్నమాట..!"

"మరిగీ" 'ప్రాచీనవైద్యం' ఏంది?" జక్కులోడు మెలిక దిప్పాడు.

"అక్కడి వాండ్లకు అందుబాటులో లేనివీ... మనకు తోచినవీ చేసి పారేయటవే ప్రాచీన వైద్యం! అయితే అట్లా వచ్చేవాండ్లు రోగాలతో, నొప్పులతోని బాధలు పడే వాండ్లే కానక్కర్లేదు.

'మరి?'

"బాగా డబ్బులుండి... పనిపాటల్లేని ధనవంతులకిది స్పెషల్! దీని ప్రకారం వాండ్లు పిల్లాజెల్లా... బంధుగణంతోని ఇక్కడికిగాని వచ్చి పడితే - ఇటు ఒకళ్ళిద్దరు కార్పొరేట్ ఆసుపత్రులో 'ప్రకృతి వైద్యానికి' తెగబడతారు. మిగిలినోళ్ళకోసం రకరకాల వినోద... విహారాల టూర్లు ఏర్పాటు చేస్తారన్నమాట! అదీ 'హెల్త్ టూరిజం ప్యాకేజీ' అంటే..

"అంటే మొగుడు మంచం మీద పడి మూలుగుతుంటే.. ఆడి భార్యా పిల్లలు... బంధుజనం... అల్లుళ్ళు.. 'టూర్లు' చేసి ఆనందం పొందుతారన్నమాట..

జక్కులోడు బార్లా నోరు తెరిచాడు.

"వినంద్ర... కొన్ని కొన్ని దీర్ఘరోగాలు ఆ దేశాల్లో....గా మందులకు అస్సలు నయం కావన్నమాట... మన రాష్ట్రంలో 'టూరిజం' డిపార్టుమెంటు కొన్ని చోట్ల అట్లాంటి రోగులకి అన్ని ఏర్పాట్లు చేస్తుంది (రహస్యం) వాళ్ళకు అసలు నయం కాని రకరకాల జబ్బులకు ఇక్కడ స్పెషల్‌గా 'భూతవైద్యం' జరిపిస్తారన్నమాట! భూతప్రేతాల మాంత్రికుల్ని ఇక్కడ మన కాలేజీల్లో చదివిపిచ్చి ట్రయినింగిస్తారన్నమాట.

"ఆc" మరోసారి జక్కులోడు నోరు బార్లా తెరిచాడు.

"ఇంకా తాయెత్తులు... రక్షరేకులు ఉండనెవుండె... గివన్ని నమ్మకంగా వాళ్ళకు తగిలిస్తే వాండ్లూ బహు సంబరపడిపోతారు.

యాద్గిరి మాటలు ముగించేలోగానే మల్లేశం అయితే హాహాకారాలు చేసి దబ్బున విరుచుకు పడ్డాడు. జక్కులోడు మాత్రం భయం లేకుండా పోవడమే గాక ఈ విషయంలో మరిన్ని విశేషాలు తెలుసుకోవాలని మహ ఆత్రపడిపోతున్నాడు.

"మరిగిట్ల విదేశీ రోగులు వస్తే వాళ్ళకు ఇక్కడ వుండబుద్ధయితాది - వాండ్లకు కష్టం కలగదా.. సౌకర్యం గుండదు గద....!" జక్కులోడు ఓరగంట రెచ్చగొడుతూ అనంగానే యాద్గిరి ఓ కసురుడు కసిరాడు.

"అరె... వాండ్లకు ఇక్కడ దినాం ఇరవై నాలుగ్గంటలు బార్‌షాపులు బార్లా తెరిచి వుంచు తరుగద... ఇంకా డిస్కోథెక్‌లు... కేబరేలు.. టూరిజం పాకేజీలు... డాన్సులు అబ్బో... అబ్బో... ఒరె జక్కులోడా... ఇంగో ఇంకా వాండ్లకు'చాతబడి' గానీ 'బాణామతి'గానీ వుంటే వాట్ని వదిలిచ్చి వదుల్తరన్నమాట.

"చాతబడేందన్న... ఛ... ఛ...!" జక్కులోడు చాలా ఆశ్చర్యపడిపోతూ అన్నాడు.

"మన ప్రాచీన గోప్య రహస్యాలు.. ఒరే... సర్వరోగి నివారిణి మన 'చేపమందు' వుండనె వుండె... ప్రత్యేకం చెర్లల్ల నల్లచాప పిల్లల్ని పెంచి - వాండ్ల గొంతులు తెరిపించి నూకి మింగిస్తే అన్ని రోగాలు మటాష్.

"అద్సరే... మరి వాండ్లు మనకేం నేర్పిస్తరే!" బుర్రగోక్కుంటూ అడిగాడు జక్కులోడు.

"ప్రాణిక్ హీలింగు... మాగ్నటిక్ పరుపులు... కత్తులు కటార్లు లేకుంటా బర్రున ఆపరేషన్లు.. రక్తంబొట్టు రాలకుండా బొడ్లో వేలేసి నొప్పి తగ్గించే విధానాలు మనం నేర్చుకుంటామన్నమాట! అసలీ ప్రపంచమంతా ఒకే ఒక వూరుగా, పల్లెగా మారిపోతుంది గదా! ఇంకా అమెరికోడు... మనం అన్న భేదాలుండవన్నమాట....!"

యాద్గిరి చెబుతూనే వున్నాడు. జక్కులోడు మల్లేశు పక్కనే ఎప్పుడో మగతలోకి జారిపోయాడు! ●

* ముదిగంటి సుజాతారెడ్డి

లలిత తుపాను లాగా ఇంట్లోకి ప్రవేశించింది. "ఈ సంసారం నేను నడపలేనే!" అంది. దాన్ని చూస్తే నాకు నవ్వు ఆగింది కాదు.

"ఏమైందే? ఇప్పుడు. మీ వారితో ఏమైనా పోట్లాడావా?"

"పోట్లాట లేదు గీట్లాట లేదు. ఈ రోజు కూరగాయలు కొందామని మార్కెట్టుకు పోయాను. ప్రతి కూరగాయ ధర మండిపోతున్నదనుకో! అన్నీ ఆరేడు రూపాయలకు పావుకిలో అంటున్నారు. ఆఖరికి వంకాయలు కూడా ఆరు రూపాయలకు పావుకిలో!... ఇంకేం తింటాం!

ధరలు దిగేదెప్పుడు ?

"అవునే ఈ రుతువులో కూరగాయలు పిరంగానే వుంటాయి. కొత్త మొక్కలు నాటుతారు కద! అవి పెరిగి కాపుకు వచ్చే దాక మరి కూరగాయల ఖరీదు మండిపోతూనే వుంటుంది" అన్నాను.

"నువ్వేమో ఈ రుతువులో పిరమని అంటున్నావు! అంతకు ముందేదో చాలా తక్కువ ధరలున్నట్లుగా. ఈ సంవత్సరం వర్షాల్లేవు అని ఉపన్యాసాలిస్తూ కూరగాయలకు ఆకాశాన్నంటే ధరలు చెప్పారు ఇన్నాళ్ళు. ఈ సంవత్సరం వర్షాల్లేవు సరే కాని రేపు ఏమంటారో తెలుసా!.." ఆగింది లలిత నా వేపు చూస్తూ.

"ఏమంటారు?..."

"వర్షాలు ఎక్కువై అన్నీ కొట్టుకుపోయాయి. అందుకే కూరగాయలు పిరంగా వున్నాయని అంటారు. అదేనే! నేను చూసింది.... కూరగాయల ధరలు ఒకసారి ఎక్కాయంటే దిగే మూట వుండదు. మా వూరి నుంచి మా చిన్నాన్న వచ్చాడు. ఆయనేమన్నాడో తెలుసా!... అమ్మాయి! టమాటాలు, వంకాయలు ఎంత ధర దిగిపోయాయంటే కాయలమ్మితే తెంపిన కూలి పడదని అట్లాగే చెట్ల మీద వదిలేశాం!... అప్పుడు నాకనిపించింది మనం వెళ్ళి ఆ టమాటాలు, వంకాయలు తెంపుకొని తెచ్చుకుంటే ఎంత బాగుండునని.." ఆశగా లలిత ఎటువైపో చూస్తూ అంది. దాని కళ్ళ ముందు టమాటాలు, వంకాయలు నిండుగా వేలాడే మొక్కలు కనిపిస్తున్నట్లున్నాయి. "అంతేనే లల్లీ! పంట పండించిన వాళ్ళకు లాభముండటం లేదు. రైతులు విత్తనాల దగ్గర్నుంచి కష్టాలు నష్టాలు ఎదుర్కొని పంట పండిస్తున్నారు. మార్కెట్లో మాత్రం ఆ పంటకు ధర వుండదు. కూరగాయల సంగతి అంతే!..."

"మరి మనం కూరగాయలు ఇంత డబ్బు పోసి కొంటున్నాం కద!... రైతులకేమీ అందడం లేదంటావు. ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి పోతుందంటావ్!" ప్రశ్నార్థకంగా నా వేపు చూసింది లలిత.

"ఎవరి జేబుల్లోకి! మధ్యవర్తుల జేబుల్లోకి పోతున్నాయి. ఇంకోటి లల్లీ! ఏ వస్తువైనా మార్కెటుకు చేరవేయాలన్నా ట్రాన్స్‌పోర్టు కావాలి. అంటే వ్యాన్లు, లారీలు కావాలి. మునుపటి లాగా ఎడ్లబండ్లలో చేరవేయలేం కద! ఇక వ్యాన్లు లారీలకు పెట్రోలు, డీజిల్ కావాలి! వీటిని మన దేశం బోలెడు డబ్బు పోసికొంటున్నది. అందుకే లీటరు పెట్రోలు ధర ముప్పై నలభై రూపాయలు..." నా మాట పూర్తికాక ముందే లలిత అందుకుంది.

"పెట్రోలు ధర అంటే గుర్తుకు వచ్చింది... మొన్న అమెరికా నుంచి మా పెద్దమ్మ కూతురు శిరీష వచ్చింది.... అది చెప్పింది అమెరికాలో పెట్రోలు చాలా తక్కువ ధర అంటు... అబ్బ! అంత తక్కువ ధర మన దేశంలో వుంటే ఎంత బాగుండేది!..."

"అమెరికాలో పెట్రోలు ధర అతి తక్కువ కాబట్టే... అక్కడ ట్రాన్స్‌పోర్టు తక్కువలో అవుతుంది. అందుకనేమో పండ్లు, కూరగాయలుచ వప్పులు, ఉప్పుల ధరలూ తక్కువగానే వుంటాయి!..." అన్నాన్నేను.

"అయితే సుశీ! పెట్రోలు ధర దిగితే అన్ని వస్తువుల ధరలు దిగుతాయంటావా! పెట్రోలుకు అంత పవరున్నదన్నమాట! అందుకేనా అమెరికా ఇరాక్ మీదికి దండెత్తింది!... పెట్రోలంతా తన వశం చేసుకోవడానికేనా?.... అమ్మో! ఈ తతంగానికంతా వెనుక ఇంత కథ వున్నదన్నమాట! అమెరికా ఎందుకు యుద్ధానికి దిగిందో నాకంతా అర్థమైపోయింది!...." తను ఆవిష్కరించిందానికి ఎగిరిగంతేసినంత పన్జేసింది లలిత.

"లల్లీ! అమెరికా జనాభా మన దేశం జనాభాలో దాదాపుగా మూడో వంతు వుంటుందేమో. కాని ప్రపంచంలో వున్న సహజ వనరుల్లో నలభై శాతాన్ని వాళ్ళే కాజేసి అనుభవిస్తున్నారు! నీకు తెలుసా!" అన్నాన్నేను లలిత వైపు చూస్తూ..

"ఇంకా పెట్రోలు వంటి ఇంధనాలను నయానో, భయానో వాళ్ళకిష్టమైన ధరకు కొనుక్కుంటున్నారు. అంతేనా! ఇక అమెరికా సంపన్న దేశం కాక ఏమవుతుంది చెప్పు! మనమేమో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లున్నాం!" అంది లలిత.

"మరి అమెరికా పెత్తనమంటే ఏమిటో ఇప్పుడైనా అర్థమైందా?" అన్నాన్నేను.

"ఎక్కడ కూరగాయల మార్కెట్‌లోనా?.." నవ్వింది లలిత. మళ్ళా మొదలు పెట్టింది.

"అవునే! నువ్వన్నట్లుగా అమెరికా లాగా మనకూ పెట్రోలు తక్కువ ధరకు దొరికితే ఇట్లా కూరగాయల ధరలు పప్పు ఉప్పుల ధరలు మండిపోయేవి కాదు! మన బతుకులు ఇంకా చాలా మెరుగ్గా వుండేవి! అమెరికా అధికారం, సామ్రాజ్యాధిపత్యం అంటే ఏమిటో నాకర్థమైందే సుశీ!"అంది లలిత రహస్యం తెలిసినట్లుగా చిరునవ్వుతో.

✻ రాకెట్ల వీరన్న

భళారే బనగానపల్లె

వీరబ్రహ్మేంద్రుడు కాలజ్ఞానం రాసిన చోటు, భలే మంచి బంగినపల్లి మామిడి పళ్ళు పండే ప్రాంతం, కాసులు పండే గ్రానైట్ కొండలకు, పవిత్రమైన పుణ్య క్షేత్రాలకు నిలయం ఆ ప్రాంతం. అదే బనగానపల్లె.

కర్నూలు జిల్లాలో గల బనగానపల్లె ఎంతో చారిత్రక ప్రాధాన్యతను కల్గి ఉంది. రాష్ట్రంలో నిజాం సంస్థానం తరువాత అతి పెద్దది బనగానపల్లె నవాబు సంస్థానం. రాయలసీమ ప్రాంతంలో బనగానపల్లె ప్రాంతానికి ఎంతో విశిష్టత ఉంది. వీరబ్రహ్మేంద్రుడు బాల్యాన్ని గడిపిన ప్రాంతమిది. తన బుద్ధి పరిపక్వత చెందిన తర్వాత కాలజ్ఞానాన్ని రాసిన చోటిది. పుణ్య క్షేత్రాలకు పుట్టినిల్లు.

బనగానపల్లె పరిసరాల్లో యాగంటి క్షేత్రం, నవాబుల సమ్మర్ ప్యాలెస్, వీరబ్రహ్మంగారి మఠం, బ్రహ్మంగారు గోవుల కాసిన రవ్వలకొండ, బ్రహ్మంగారి ధ్యాన మందిర, నందవరం చౌడేశ్వరీ దేవాలయం, దేశంలోనే పేరెన్నిక గల పాలిష్ బండల క్వారీలు ఇక్కడ చూడదగ్గ ప్రదేశాలు. ఇక్కడ చెప్పుకోదగ్గ వాటిలో నవాబు ప్యాలెస్, మామిడి పళ్ళు, బ్రహ్మంగారి మఠం, యాగంటి క్షేత్రం ముఖ్యమైనవి.

బంగినపల్లి మామిడి పళ్ళు

దేశంలో అన్ని ప్రాంతాలకు ఎగుమతి అవుతూ నాణ్యతకు, రుచికి పేరుగాంచిన బంగినపల్లి పళ్ళు గురించి వినని వారుందరు. ఈ ప్రాంతంలో పండే పళ్ళు విదేశాలకు కూడా సరఫరా అవుతున్నాయంటే అతిశయోక్తి కాదు. ఈ బంగినపల్లి పళ్ళను 'షాకులు' అని కూడా పిలుస్తారు. ఈ రకం పళ్లకు నవాబుల కాలం నుండి ఇప్పటి వరకు డిమాండ్ తగ్గలేదు. దీనికి కారణం వాటి రుచే. ఆ కాలంలోనే దాదాపు రెండు వేల ఎకరాల్లో ఈ మామిడి పంటను నవాబు వేయించాడు. నవాబు తన కూతురు కౌసర్‌బాగ్‌కు మామిడి పళ్ళు ఇష్టం కావడంతో ఈ పంట వేయించారు. అందుకే వీటిని కౌసర్‌బాగ్ పండ్లని, బంగిన పల్లి బేనిషా అని పిలుస్తారు. ప్రస్తుతం బనగానపల్లె పరిసర ప్రాంతాల్లో మామిడి పంట 15 వందల ఎకరాలుండగా, ఇందులో దాదాపు 900 ఎకరాల్లో 'బేనిషా' పళ్ళు పండిస్తున్నారు. ఇవి ప్రథమ శ్రేణికి చెందిన పళ్ళు. ఇక్కడ బేనిషా, దిల్ పసంద్, రెడ్డి పసంద్, అమృతం వంటి రకాల మామిడి పండ్లు పండిస్తారు. నవాబు కాలంలో బేనిషా, మల్లుబా, రెడ్డి పసంద్, చక్కెరపార, మీనా, బెంగుళూరు పల్లీ, హమానీ రకాల పండ్లు పండించేవారు. బేనిషా పళ్ళను సౌదీ అరేబియా, అమెరికా, కువైట్, ఇరాక్, మనదేశంలోని అన్ని ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు.



బ్రహ్మంగారి మఠం

కాలజ్ఞానాన్ని రచించి కుల, మత, వర్ణ, వర్గ భేదాలుండకూడదని తరతరాల వారికి ఉపయోగపడే విధంగా తన తత్వాన్ని వినిపించిన వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఇక్కడ ఉంది. దీనిని నిత్యం వందలాది మంది భక్తులు సందర్శిస్తారు. దీనిని చింతమాను మఠం అంటారు. బ్రహ్మంగారు గోవులు కాసిన 'రవ్వలకొండ' ప్రాంతాన్ని మనం చూడవచ్చు. బ్రహ్మంగారి ధ్యాన మందిరం బనగానపల్లిలో నంద్యాల రోడ్డులో ఉంది.

నవాబు సమ్మర్ ప్యాలెస్

బనగానపల్లె నవాబు 'సయ్యద్ గులాం అలీఖాన్' వేసవి విడిది కోసం 1908లో బనగానపల్లెకు సమీపాన పాతపాడు వద్ద ఒక చిన్న కొండపై ఈ ప్యాలెస్‌ను నిర్మించారు. ఎత్తయిన ప్రాంతంలో ఎంతో సుందరంగా నిర్మించిన ఈ భవంతి కనువిందు చేస్తోంది. రెండతస్తుల ఈ భవంతిలో 15 గదులున్నాయి. చలువరాతి ఫ్లోరింగ్‌తో ఉన్న ఈ భవంతి ఆధునిక కాలంనాటి భవంతితో సమానంగా సౌకర్యాలున్నాయి. మీటింగ్ హాల్, డైనింగ్ హాలు, విశాలమైన స్నానపు గదులు, వరండాలు ఉన్నాయి. గదుల్లోని చలువరాయి ఫ్లోరింగ్‌ను మైసూర్ నుంచి పిలిపించిన నిపుణులతో చేయించారు. స్వాతంత్ర్యానంతరం 1948 ఫిబ్రవరిలో నవాబు సంస్థానం ఇండియన్ యూనియన్‌లో కలిసిపోయింది. అయితే నవాబు వంశీయులకు ప్రభుత్వం ఈ బంగ్లాను నజరానాగా ఇచ్చింది. ప్రస్తుతం ఆలనా పాలనాలేక దీని లోపలి భాగం క్షీణ దశకు చేరుకోబోతోంది.

నాపరాయి పరిశ్రమలు

దేశంలోనే ప్రసిద్ధిగాంచిన నాపరాయి పరిశ్రమ ఇక్కడ ఉంది. ఈ నియోజక వర్గంలోని బేతంచెర్ల, పలుకూరు, కొలిమిగుండ్ల ప్రాంతాలలో ఈ నాపరాయి కొండలున్నాయి. ఈ పాలిష్ బండలు ఆంధ్ర, కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఒరిస్సాతో సహా దాదాపు దేశంలోని అన్ని ప్రాంతాలకు సరఫరా అవుతున్నాయి. మన నీడను ఈ బండలో చూసుకోవచ్చు. అంటే ఈ బండలు ఎంత నాణ్యత కల్గి ఉంటాయో అర్థమవుతుంది. బఫ్, బ్లాక్, పింక్, గ్రీన్ రకాల బండలు ఇక్కడ దొరుకుతాయి. రాయలసీమ ప్రాంతంలో ఏ ఒక్కరు ఇల్లు నిర్మించినా పాలిష్ బండలు దాదాపు ఇక్కడి నుంచే తీసుకెళ్తారు.

చౌడేశ్వరీ ఆలయం

ఇక్కడికి సమీపంలో నందవరం చౌడేశ్వరీ ఆలయం ఉంది. ఈ చౌడేశ్వరీదేవి ఆలయ గాలిగోపురం ఉన్నంత ఎత్తు రాష్ట్రంలో ఏ శక్తి దేవాలయానికీ లేదు. ఇక్కడ జరిగే 'జ్యోతి' ఉత్సవాలకు మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ నుండి వేలాది మంది భక్తులు వస్తుంటారు.

బనగానపల్లె 'పేనీ'

'పేనీ' అంటే ఏదో వస్తువు కాదు. ఇది ఒకరకమైన స్వీట్. ఇది ఎంతో రుచికరంగా ఉంటుంది. నవాబుల కాలం నుండి ఇది చాలా ప్రసిద్ధి చెందింది. ఇక్కడికి వచ్చిన వారు తప్పక దీనిని తీసుకువెళ్తారు.

ఏది ఏమైనా ఇన్ని దర్శనీయస్థలాలున్న బనగానపల్లెను ప్రతి ఒక్కరూ తప్పక దర్శించి ఆనందించాల్సిందే. ●

18 ఏళ్ల కిందట ఆస్ట్రేలియా జాతీయ జట్టులో అడుగిడిన స్టీవ్‌వా అంచెలంచెలుగా ఎదిగి అరుదైన రికార్డులెన్నో తన సొంతం చేసుకున్నాడు. 325 మ్యాచ్‌ల్లో పాల్గొని వన్డే కెరీర్‌కు ఫుల్‌స్టాప్ పెట్టిన స్టీవ్‌వా 162 టెస్టు మ్యాచ్‌లు ఆడి తన టెస్టు కెరీర్ కొనసాగిస్తున్నాడు. ఈ ఏడాది చివర్లో భారత్‌తో జరిగే సిరీస్ అనంతరం అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాలనుకుంటున్నట్లు ఇటీవల ప్రకటించాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన మొదటి టెస్టు ద్వారా అత్యధిక టెస్టు విజయాలు అందించిన కెప్టెన్‌గా చరిత్ర సృష్టించాడు. రెండవ టెస్టులో సెంచరీ చేయడం ద్వారా టెస్టు క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన రెండవ ఆటగానిగా రికార్డులకెక్కాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన రెండవ టెస్టులో అజేయంగా 156 పరుగులు చేయడం ద్వారా 32వ టెస్టు సెంచరీ పూర్తి చేసిన స్టీవ్‌వా అత్యధిక టెస్టు సెంచరీలు సాధించిన గవాస్కర్ రికార్డును చేరుకోవడానికి కేవలం రెండు సెంచరీల దూరంలో ఉన్నాడు.



అరుదైన కెప్టెన్ స్టీవ్‌వా

1985-86లో భారత్‌తో జరిగిన సిరీస్‌లో రెండవ టెస్టు ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగిడిన స్టీవ్‌వా ఆదిలో వైఫల్యాలు ఎదురైనా చెదరని ఏకాగ్రతతో కీర్తి పతాకలనందుకున్నాడు. స్వదేశంలో న్యూసౌత్‌వేల్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన స్టీవ్‌వా కౌంటీల్లో సోమర్సెట్, ఐర్లాండ్, కెంట్ జట్ల తరపున ఆడాడు. ఇప్పటి వరకూ 162 టెస్టుల్లో 32 సెంచరీల సాయంతో 10,521 పరుగులు సాధించాడు. అలెన్‌బోర్డర్ తరువాత టెస్టుల్లో అత్యధిక పరుగులు సాధించిన క్రికెటర్‌గా ఖ్యాతి గడించాడు. 44 అర్ధసెంచరీలు సాధించిన స్టీవ్‌వా పరుగుల సగటు 50.31గా ఉండటం విశేషం. బౌలింగ్‌లోనూ రాణించే ఇతను 91 వికెట్లు సాధించాడు. ఆరంభంలో ఆల్‌రౌండర్‌గా సేవలు అందించినప్పటికీ వయసు మీద పడటంతో వెన్నునొప్పి వల్ల గత కొంతకాలంగా బౌలింగ్ చేయడం మానుకున్నప్పటికీ అడపాదడపా బంతిని స్వింగ్ చేస్తూ ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్ భాగస్వామ్యాన్ని విడదీయడంలో సిద్ధహస్తుడిగా పేరు గడించాడు. వన్డేల్లోనూ అద్భుత ప్రతిభ కనబరిచిన స్టీవ్‌వా 1999లో కెప్టెన్‌గా తన జట్టును ప్రపంచ ఛాంపియన్‌గా నిలిపాడు. 1987 వరల్డ్‌కప్ ఆస్ట్రేలియా గెలుచుకోవడంలో కీలకపాత్ర పోషించిన స్టీవ్‌వా 325 వన్డేల్లో 7569 పరుగులు సాధించాడు. వన్డేల్లో 3 సెంచరీలు చేసిన స్టీవ్‌వా బౌలింగ్‌లో విశేషంగా రాణించి 195 వికెట్లు చేజిక్కించుకున్నాడు.

కెప్టెన్సీ రికార్డు 'వా' సొంతం

మార్క్ టేలర్ రిటైర్ అవడంతో 1999లో ఆస్ట్రేలియా టెస్టు జట్టు పగ్గాలు చేపట్టిన స్టీవ్‌వా కెప్టెన్‌గానూ అరుదైన రికార్డు తన సొంతం చేసుకున్నాడు. ఇప్పటి వరకూ 51 టెస్టుల్లో జట్టుకు నాయకత్వం వహించిన స్టీవ్‌వా 38 విజయాలు అందించాడు. కెప్టెన్‌గా స్టీవ్‌వా విజయశాతం 75 పైగా ఉండటం విశేషం. క్లైవ్ లాయిడ్ విండీస్‌ను 36 టెస్టుల్లో విజయపథాన నడిపినప్పటికీ అతను 74 టెస్టులకు నాయకత్వం వహించాడు. వరుసగా 16 టెస్టుల్లో ఆసీస్‌ను విజయపథంలో నడిపిన కెప్టెన్‌గానూ స్టీవ్‌వా చరిత్ర పుటల్లోకి ఎక్కాడు. అయితే స్టీవ్‌వాను కెప్టెన్సీ ఆలస్యంగా వరించిందనడంలో సందేహం లేదు. బోర్డర్ సుదీర్ఘ కాలం ఆసీస్ కెప్టెన్‌గా కొనసాగడం స్టీవ్‌వాకు కెప్టెన్సీ పదవి ఆలస్యంగా దక్కడానికి ఒక కారణమైతే సెలక్టర్లకు స్టీవ్‌వా ముక్కుసూటితనం నచ్చకపోవడం మరొక కారణం. ఆస్ట్రేలియాను అనధికారిక ప్రపంచ టెస్టు ఛాంపియన్‌గా నిలిపిన స్టీవ్‌వా ఎందరో యువ క్రికెటర్లకు ఆదర్శంగా నిలుస్తాడనడంలో సందేహం లేదు.

అవార్డులు

అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన నాలుగేళ్లకే స్టీవ్‌వా విజ్డెన్ క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు గెలుచుకోవడం విశేషం. 1997లో ఆస్ట్రేలియా వన్డే జట్టు పగ్గాలు చేపట్టిన స్టీవ్‌వా 1999లో టెస్టు జట్టుకు కెప్టెన్‌గా నియమింపబడ్డాడు. 2000-01 సంవత్సరానికి గానూ విజ్డెన్ ఆస్ట్రేలియన్ క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికయ్యాడు. 2001లో బోర్డర్ పతకాన్ని కైవసం చేసుకున్న 'వా' అనేక చిన్న, పెద్ద పురస్కారాలు సొంతం చేసుకున్నాడు.

మానవత్వంలోనూ...

సాధారణంగా దురుసు వ్యక్తులుగా ముద్ర పడ్డ ఆస్ట్రేలియా క్రికెటర్లలో స్టీవ్‌వా శైలి ప్రత్యేకం అని చెప్పుకోవాలి. ప్రత్యర్థులతో తలపడే సమయంలో ప్రవర్తన ఎలా ఉన్నప్పటికీ మైదానం బయట మాత్రం మానవత్వం మూర్తీభవించిన వ్యక్తిగా స్టీవా కనిపిస్తాడు. స్వదేశంలోని స్వచ్ఛంద సంస్థలకు విరివిగా సహాయం చేసే స్టీవ్‌వా భారత్‌లోనూ తన సహాయగుణాన్ని కొనసాగిస్తున్నాడు. కలకత్తాలోని ఉదయన్ అనాథ శరణాలయానికి సాయం చేస్తున్న స్టీవ్‌వా ప్రతి ఏడాది రెండు రోజుల పాటు ఆ శరణాలయంలోని పిల్లలతో గడుపుతాడు.

స్టీవ్‌వా కెరీర్

	మ్యాచ్‌లు	ఇన్నింగ్స్	పరుగులు	సెంచరీలు	వికెట్లు
టెస్టు	162	250	10521	32	91
వన్డే	325	288	7569	3	195

బయోడేటా

పేరు: స్టీఫెన్ రోడ్జర్ వా; జననం: జూన్2, 1965
ప్రాతినిధ్యం: న్యూసౌత్‌వేల్స్, సోమర్సెట్, ఐర్లాండ్, కెంట్, ఆస్ట్రేలియా
వన్డేలు: 325; టెస్టులు: 162
కెప్టెన్: 51 టెస్టుల్లో 38 విజయాలు

“యాదిగా....!, ఒర్రే యాదిగా...! ఏమే ఎల్లి..ఏడే నీ ముద్దుల కొడుకు... నేను ఊల్లె తలెత్తుకోకుండా చేస్తుండు... ఏడాడు...” అంటూ ఇంట్లోకొచ్చాడు ఎంకయ్య.

“ఏమయ్యో... ఎండల వచ్చుడొచ్చుడే ఒక్క తీర్గ మొత్తుకుంటున్నవ్... నిన్న గాక మొన్న వాడు పట్నం కెల్లి వచ్చె... వాన్ని నిల్వనియ్యవ్... నీళ్ల దాగనియ్యవ్ ఏమైందో చెప్పరాదు?....” ప్రశ్నించింది భార్య ఎల్లమ్మ.

యాదిగాడు...!

“ఏం జెప్పమంటవే... గీ పోరగాడు...వచ్చమెచ్చమే దొర మీద్కి కొట్లాటక్కోయిండంట. గాయన పలిపించి ఊల్లె గిట్ల ఉండాలనిలేదా అని గుస్స చేసిండు” చెప్పాడు ఎంకయ్య.

“ఆడా...కొట్లాటక్కోయిండా?...ఎందుకంట?” అడిగింది ఎల్లమ్మ.

“నిన్న మన యాదిగాడు రోడ్డుమీన్నెల్లి వస్తుంటే ఏమిరా యాదిగా ఇక్కరారా అని దొర పిల్చిండంట. మనోడు ఊకోకుండా యాదిగా అంటవేంది. నాపేరు యాదగిరి. ఇంగోసారి యాదిగా అంటే మంచిగుండదు సూడు అన్నడంట. దొరతోని గట్లేనా మాట్లాడేది” అన్నాడు ఎంకయ్య.

“బాగజెప్పిండు నాబిడ్డ. గాడు మన బిడ్డ గాబట్టి మనం యాదిగా అని పిలుస్తుం. గట్లని ఊరోల్లంతా పిలుస్తే ఆడూకుంటడా.. అసలే ఆడు పట్నంల సద్వుతుండు” అంది ఎల్లమ్మ.

“ఆ...ఆ... గందుకే వాన్కి ధిమాకెక్కువైంది. దొర తాన మాట్లాడాలంటే నాకే కాల్లొన్కుతాయి... గాయన్ని నమ్ముకొని బతికేటోల్లం జర మర్యాదిస్తే పోయేదేందంటా... ఆడు అడ్డగోల్గ మాట్లాడుడు... ఆన్కి నీవు సపోటిచ్చుడు...బాగుంది అర్స” విసుక్కున్నాడు ఎంకన్న.

అంతలో యాదగిరి ఇంట్లోకొచ్చాడు.

“ఏందమ్మా నాయ్నతోన బైజేస్తున్నవు... మీ లొల్లి ఆపి జర నాకు అన్నం పెట్టరాదె...”అడిగాడు యాదగిరి.

“ఆ వచ్చిండు గదా.. ఆన్నే అడుగు.. జెప్తడు” అంది ఎల్లమ్మ భర్తతో.

“అరే యాదిగా..నువ్వా దొరతాన్కి పోకురా... గాయ్న మంచోడు గాడు బిడ్డా...గియ్యాల నన్ను పిల్చి మస్తు గుస్స చేసిండు” కొడుకును బుజ్జగించాడు ఎంకన్న.

* * *

ఆ రోజు ఆదివారం. యాదగిరి తన మిత్రులతో కలిసి మాలవల్లినుండి గ్రామకూడలికి చేరుకున్నాడు. ఛాయి తాగుదామనుకొని అక్కడే ఉన్న ఖాజాహోటల్‌కు వెళ్లాడు. “ఖాజా భై... నాల్గులో ఆరు ఛాయి” చెప్పాడు యాదగిరి. ఇంతలో దొర కొడుకు నరేందర్ కూడా తన మిత్రునితో అక్కడికి వచ్చి ఛాయి ఇవ్వమని చెప్పాడు. ఖాజా ఆరు గాజు గ్లాసుల్లో యాదగిరి, అతని మిత్రులకు, రెండు స్టీలు గ్లాసులలో నరేందర్, అతని మిత్రునికి ఛాయి తెచ్చిఇచ్చాడు. అది చూసిన యాదగిరికి కోపమొచ్చింది. “ఏం ఖాజా మాకేమో గాజు గ్లాసులు... వాళ్లకేమో స్టీలు గ్లాసులు ఎందుకట్లా” అని ప్రశ్నించాడు. “అదంతేలే” అన్నాడు ఖాజా... “మాకూ స్టీల్ గ్లాసుల్లో ఇవ్వు” అన్నాడు యాదగిరి. “గా గిలాసలల్ల యియ్య. తాగుతే తాగుండ్రి, లేకుంటే లేదు” అంటూ లోపలికి వెళ్లిపోయాడు. ఇంతలో నరేందర్ జోక్యం చేసుకుంటూ “ఏంరా యాదగిరీ... పట్నంల చదివినంత మాత్రాన ఊల్లె కట్టుబాట్లు మర్చిపోతావురా. పట్నం పట్నమే.. పల్లె పల్లెనే.. గుర్తుపెట్కో” అన్నాడు. యాదగిరికి చిర్రెత్తుకొచ్చింది. “నీకెందుకురా నరేందర్.... నేను నీతో మాట్లాడానా..నువ్వెందుకు కల్పించుకుంటావు...నీ ఛాయి నీవు తాగి పో” కోపంగా చెప్పాడు. దీంతో నరేందర్ రెచ్చిపోయి “ఏంరా పిచ్చిపిచ్చిగా వుందా.... పొద్దుగల్ల లేస్తే మా యింటి ముంగట అయ్యా... అమ్మా... అన్కుంట పని చేస్కొని

బతికేటోళ్లు.... నాకే ఎదురు చెప్తావురా...చంపుతా నా కొడకా... ఏడుండాల్సినోడు ఆడ్నే ఉండాలె..." అంటూ చెంపమీద ఫెడేల్‌మని కొట్టాడు. యాదగిరి వెంటనే నరేందర్ మూతిపై ఒక గుద్దు గుద్దాడు. పెదవి చిట్లి రక్తం చిమ్మింది. "నోర్మూయ్ ఇంకొక్క మాటంటే ఈడ్నే పాతిపెడ్త..." హెచ్చరించాడు యాదగిరి. "...దోస్తులను చూసి రెచ్చిపోతావురా....నీ అంతుచూస్తరా" అంటూ నరేందర్ వేగంగా వెళ్లిపోయాడు.

* * *

మరుసటి రోజు ఉదయమే తన పాలేరుతో యాదగిరికి కబురుపెట్టాడు దొర. యాదగిరి రాను పొమ్మన్నాడు. "ఆడు రాకపోతే ఆనయ్యను పిల్సుకురా" అని మళ్లీ కబురుపెట్టాడు దొర. దీంతో ఎంకన్నకు భయం పట్టుకుంది. "నీ కాల్మొక్తరా యాదగిరి. దొర తాన్కి బోరాదురా" అంటూ యాదగిరిని బతిమాలిండు. అయినా యాదగిరి వినలేదు. "నేనేం తప్పుచేయలేదు. వాడు కొట్టిండు. నేనూ కొట్టిన. నేనేడికీ రాను" మొండికేశాడు. చేసేదేమీ లేక ఎంకన్ననే దొర దగ్గరికి వెళ్లాడు. ఎంకన్న వెళ్లే సరికి దొర మండిపడుతా ఉన్నాడు. "ఏమిరా నీ కొడుక్కి తిమ్మిరెక్కువైనట్లుంది.. నా కొడుకుమీన చెయ్యి చేస్కునుడు కాక నేను పిల్వనంపితే కూడా రాడా" కోపంగా అడిగాడు. "దొరా నీ కాల్మొక్తా. ఆడు చిన్నపిల్లగాడు. తెల్వనితనం. నేను వాన్కి నచ్చచెప్కుంట. నీ తెరువు రాకుండ చూస్కుంట. ఈ ఒక్కపాల్కి తప్పుకాయి దొరా" అడుక్కున్నాడు ఎంకన్న. "ఆ.. ఆ... గిట్ల అందర్ని ఇడ్సిపెడ్తే రేప్పొద్దున కుక్కలు కూడా మమ్మల్ని సూసి ఇకిలిస్తయి" అన్నాడు దొర. "దొరా నీకు దండం పెడ్త" కాళ్ల మీద వడ్డాడు ఎంకన్న. "పోరా....పో...పొ..అంటూ గద్దించి లోనికెళ్లిపోయాడు దొర.

* * *

"ఏందిరా యాద్గిరి! గింత పని జేస్తివి... పట్నం కెల్లి వచ్చి రెండు దినాలు కూడా కాలే. వచ్చినోడవు వచ్చినట్లుండక ఊర్లకు బోయి దొరతాన లొల్లి బెట్టుకుంటివి... గిప్పుడు జూఢు... గాయ్న పిల్చి అందరి ముంగ్ల నానా మాటలనే...ఛా..ఛా. నా ఇజ్జత్ పాయే... థూ... " అంటూ రుమాలు దులుపు కుంటూ బయటకు వెళ్లాడు. "వాళ్లు దొరలు బిడ్డా... జెర్రి లెక్క ఎయ్యి కాళ్లు ఉన్నోళ్లు... మనం గసుంటోళ్ల తాన్కి పోగూడదు బిడ్డా..." అంది ఎల్లమ్మ. "ఏం గాదులే ఊకో అమ్మా" అని యాదగిరి బయటికి వెళ్లిపోయాడు.

* * *

కర్రెమ్మ గుడికాడ దళితవాడ లోని వారందరినీ సమావేశపరిచాడు యాదగిరి. "ఛాయికి మనం రెండు రూపాయలు ఇస్తున్నాం. ఆ దొరకొడుకూ రెండ్రు రూపాయలే ఇస్తున్నాడు.. అలాంటప్పుడు మనకు గాజుగ్లాసుల్లో, వాళ్లకు స్టీలు గ్లాసుల్లో ఛాయి ఎందుకు ఇస్తున్నారు? వాళ్లను మనం దొరా, అయ్యా, సారూ అని పిలుస్తే వాళ్లు మాత్రం మనల్ని ఒరే ఎల్లిగా, మల్లిగా అని ఎందుకు పిలుస్తున్నారు? ఊళ్లో ఉన్న రాముని గుడిలోకి మనల్నెందుకు రానిస్తలేరు?" అని యాదగిరి వారిని ప్రశ్నించాడు. "ఎందుకురా యాది

మనం తక్కువోలం..ఆల్లెక్కువోల్లు, దొరకొడుకుతో మనకెందుకురా" అన్నాడు సూరయ్య. "పట్నంల సద్వటోనివి నీవు, ఊరి సంగతి నీకు తెల్వదురా.. నా మాట వినుబిడ్డా.. దొరతో మనకు లొల్లెందుకు, మా తాతకాన్నించి గట్లనే నఢుస్తుంది. గిప్పుడు మనమేం చేస్తంరా" నచ్చజెప్పాడు నారాయణ. "మన పని మనం చేస్కుంటున్నం. మన బువ్వ మనం తింటున్నం. దొరకెందుకు మనం భయపడాలె. మనకు స్టీల్ గ్లాసుల్లో ఛాయి ఎందుకు ఇవ్వరు, మనం గుళ్లోకెందుకు వెళ్లొద్దు, ఆ గుడికి రాళ్లు గొట్టింది మనం, పునాది ఏసింది మనం. గోడలు కట్టింది మనం, రంగులు ఏసింది మనం. అప్పుడు లేని అంటరానితనం ఇప్పుడెందుకు" అడిగాడు యాదగిరి. "మరిప్పుడేంచేద్దామంటావు" అని అందరూ ఒక్కసారిగా ప్రశ్నించారు. "హోటల్ ఖాజాను పలిపించి అందరికీ స్టీలు గ్లాసుల్లో ఛాయి పోయమని చెప్పాలె. ఈ రోజే మనమందరం కలిసి రాముని గుళ్లోకి వెళ్లి పూజలు చేయాలె" వివరించాడు యాదగిరి. అందుకు అందరూ అంగీకరించారు.

* * *

మేళతాళాలతో దళితవాడ నుంచి గుడి ముందుకు చేరుకున్నారు. వారిని చూసిన గుడి పూజారి "ఔరా ఇదేం పోయే కాలం. మీరు గుళ్లోకొస్తారా.. అపచారం.. అపచారం" అంటూ వారిని అడ్డగించారు. కానీ వారు వినకుండా ముందుకు దూసుకు రావడంతో పూజారి ఒక్క గెంతుతో పక్కకు తప్పుకున్నాడు.."మీకు శార్థం పెట్టా... మీ పిండాకూడు పిల్లులు తినా... మీ పెద్దలకు దివసం పెట్టా" అంటూ శాపనార్థాలు పెట్టుకుంటూ దొర ఇంటికి పరుగుదీశాడు. గుళ్లో పూజలు చేసిన మాలపల్లి జనం అక్కడి నుంచి ఖాజా చాయి దుకాణానికి చేరుకున్నారు. "రెండు గ్లాసుల పద్ధతి ఎత్తివేయాలి", అంటరానితనం నిర్మూలించాలి" అని పెద్దపెట్టున నినాదాలు చేశారు. అంతమంది జనాన్ని చూసిన ఖాజా భయపడుతూ హోటల్ బయటకు వచ్చి నిలబడ్డాడు. వారందరికీ ముందు నిలబడ్డ యాదగిరిని చూశాడు. "అరెరే ఆపుండ్రి వయా... ఏందో జెప్పుండ్రి... గా పొద్దున ఈ పోరగాన్ని నేనేమన్లే.. వాళ్లు..వాళ్లు కోట్లాడుకుండ్రు.. గంతే నాకేం తెల్వద్" లబో దిబో మన్నాడు ఖాజా. కంగారు పడొద్దని చెప్తూ ఖాజాకు విషయాన్ని వివరించాడు యాదగిరి. "అయ్యా ఏ గ్లాసుల యియ్యమంటే.. ఆ గ్లాసుల్ల ఇస్త.. గానీ నన్నేమనకుండ్రి" అంటూ అందరికీ స్టీలు గ్లాసుల్లో ఛాయి ఇచ్చాడు ఖాజా. ఖాజా, వాడ జనం అందరూ కలిసి రచ్చబండ వద్దకు చేరుకున్నారు. పూజారినుండి విషయం తెలుసుకున్న దొర మండిపడుతూ రచ్చబండ దగ్గరకు చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులందరూ ఆసక్తితో అక్కడికి వచ్చారు. ఇదేం పోయేకాలమని కొందరు, కాలం మారింది, మనమూ మారాలని కొందరు, ఇంత పోరగాడు ఎంత పని చేసే అని మరికొందరు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. యాదగిరికి రక్షణగా తామున్నామంటూ దళితవాడ ప్రజలు నినాదాలు చేస్తున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారిందని గ్రహించాడు దొర. ఇప్పుడేమన్నా అంటే ఊర్లో తన పరువు, ప్రాణమూ దక్కదనుకున్న దొర "మీ అందరి ఇష్టం. ఎలాగైనా చేసుకోండి. నాదేముంది" అంటూ అక్కడ్నుంచి తప్పుకున్నాడు. దొర వెనకే పూజారీ మాయమయ్యాడు. ఊరి వారు, మాలపల్లి వారు కలిసి చర్చించుకున్నారు. ఇకనుండి గుడి అందరిదీ, బడి అందరిదీ అని తీర్మానించుకున్నారు. దళితవాడ వాసుల్లో ఆనందం వెల్లి విరిసింది. ముందు రోజులన్నీ మనవే అనుకుంటూ సంతోషంగా యాదగిరిని భుజాలకెత్తుకొని తమవాడ వైపు కదిలారు. ●

ప్రతిఒక్కరూ చదవాల్సిన గ్రంథం



పిల్లలు ఎలా నేర్చుకుంటారు?

రచన : జాన్‌హోల్ట్, అనువాదం : వి.శ్రీహరి, మంకర రామచంద్రరావు, కలేకూరి ప్రసాద్, వెల : రూ.60/-, ప్రతులకు : ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు.

'పిల్లలు ఎలా నేర్చుకుంటారు?' అనేది చాలా మంది తల్లిదండ్రులకు తెలియని విషయం. తమ బిడ్డలు బాగా చదివి రాణించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అయితే తమ బిడ్డల తెలివితేటలను చాలా మంది అంచనా వేయలేరు.

బిడ్డల చురుకుదనం, నేర్చుకోవడానికి కాలమానం మార్కులను తీసుకోవడం సబబు కాదంటాడు రచయిత. తొమ్మిది అధ్యాయాలలో పిల్లలు నేర్చుకోవడం గురించి సోదాహరణంగా అనేక విశేషాలు వివరించారు.

తమకు సరిగా ఒక విషయం చేయడం తెలిసినా తప్పుగా చేయడం పిల్లలు తమాషాగా భావిస్తారు. పెద్దలు పిల్లల్ని నిరుత్సాహ పరుస్తారు. ఇది పొరబాటు. వారిని ప్రోత్సహించాలి అనే విషయం రచయిత తెలియజేస్తారు.

పెద్దవారైన తరువాత ఏర్పరుచుకునే వ్యక్తిత్వం పిల్లలు చిన్నప్పుడే బయట పెట్టుకుంటారు. ఇది చాలా ఆసక్తికరమైన విషయం. పిల్లలకు ఏదైనా సంగీత పరికరం ఇస్తే వెంటనే దానిని వాయించే ప్రయత్నం చేస్తారు. ఆ పరికరంతో పరిచయం లేకపోతే పెద్దలు దాని జోలికి వెళ్ళరు. నేర్చుకోవడంలో పిల్లలది ప్రత్యేక శైలి.

చదవడం అనేది ఆనందం కోసమని పిల్లలు అనుకుని చదవాలి. ప్రతి విషయానికి పిల్లలు మనమీద ఆధారపడే విధంగా మనం శిక్షణ ఇవ్వడం జరుగుతోంది.

బిడ్డ మాటలను నేర్చే సమయంలో ఆ బిడ్డకు ఆసక్తి కల్గించే, దృష్టిని పెట్టే, సానుభూతి గల ప్రేక్షకుల అవసరం ఎంతైనా ఉంటుంది. పిల్లలు నేర్చుకునేటప్పుడు ఇతరుల జోక్యం ఎంతవరకు వాంఛనీయం? అని ఆలోచించాలి.

చదువుకునే పిల్లల్ని నిరంతరం పరీక్షించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం తగ్గిపోతుందని, తమకు తెలిసిన విషయాలకు కూడా సరిగా జవాబులు చెప్పలేని స్థితికి వస్తారని రచయిత హెచ్చరిస్తారు.

పిల్లలు తమ పొరబాట్లను గుర్తించి వాటిని సరిదిద్దుకునే సామర్థ్యం నెమ్మదిగా పొందుతారు. పిల్లలకు ఊహలు చాలా అవసరం. మనం వారిని బలవంతపెట్టి ఫలానా ఊహించమని చెప్పి చేయించలేము.

పిల్లల మానసిక తత్వాన్ని విశ్లేషణ చేస్తూ సోదాహరణంగా రాసిన ఈ పుస్తకం ఇటు తల్లిదండ్రులకు, అటు ఉపాధ్యాయులకు ఎన్నెన్నో కొత్త విషయాలు పిల్లలు నేర్చుకోవడం గురించి తెలియజేస్తుంది.

మరికొంత స్వేచ్ఛానువాదం చేసి వుంటే పాఠకుడు మరింత సులువుగా, ఆసక్తిగా చదువుతూ పుస్తకం ఆద్యంతం ఒక్కసారిగా చదవడానికి ఇష్టపడి ఉండేవాడు.

ఇటువంటి పుస్తకాలు ప్రతి ఒక్కరూ చదవాలి. పిల్లల పట్ల తమ వైఖరిలో మార్పు వస్తుంది.

-సి.వి.సర్వేశ్వరశర్మ

కొండ అద్దమందు



సంక్షిప్త ప్రపంచ చరిత్ర

రచన : తల్లాప్రగడ సత్యనారాయణమూర్తి, వెల : రు.130/-, **ముద్రణ మరియు ప్రతులకు :** విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

గత కాలపు సంఘటనలను మాత్రమే వివరించేది కాదు చరిత్ర. గతానికి, వర్తమానానికి మధ్య వంతెన చరిత్ర. గత చరిత్రలోని లోటుపాట్లను ఎరిగి వర్తమానాన్ని నిర్మించుకునే జాతికే ఎదుగుదల ఉంటుంది. ఎక్కడికక్కడ చిన్న చిన్న రాజ్యాలు ఉన్నప్పుడు స్థానిక చరిత్రలకే ప్రాధాన్యత ఉండవచ్చు. కాని ఈ ఇరవయ్యొకటవ శతాబ్దంలో వలసవాద ధోరణులు పెరిగి, గ్లోబలైజేషన్ పేరిట ప్రపంచమే కుగ్రామంగా తయారవుతున్న దశలో ప్రపంచ దేశాల చరిత్రను తెలుసుకోవడం అనివార్యమే కాదు, అవసరం కూడా.

ఈ "సంక్షిప్త ప్రపంచ చరిత్ర"లో ఆదిమానవుడి ఆవిర్భావం మొదలుకొని ప్రాచీన ప్రపంచ నాగరికతలో తదనంతర రాజ్యాల మధ్యయుగ, ఆధునికయుగ పరిణామాల వరకు ఇందులో అన్నింటి గురించిన వివరాలు ఉన్నాయి. గతంతో వచ్చిన ప్రపంచ చరిత్రలో – మొదట భారతదేశ చరిత్ర, ఆసియా, అరబ్ దేశాలు, కొన్ని పాశ్చాత్య దేశాల చరిత్రలో ముగిసేవి. అందుకు భిన్నంగా ఈ పుస్తకంలో ప్రపంచ దేశాలన్నింటి చరిత్రను క్లుప్తంగా వున్నా సాధ్యమైనంత వరకు ఆయా చాప్టర్లను సమగ్రంగా అందివ్వడంలో రచయిత అల్లాప్రగడ సత్యనారాయణమూర్తి కృషి ప్రశంసనీయం. అయితే ఈ ప్రపంచ చరిత్రను దేశాల వారీగా, ఖండాల వారీగా కాకుండా కాలక్రమానుగతంగా ఇవ్వడం చాలా బాగుంది. విద్యార్థులకు, పరిశోధకులకు రెడీ రిఫరెన్స్‌గా పనికి వచ్చే ఈ పుస్తకం పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. మంచి రీడబులిటీతో కూడుకున్న ఈ పుస్తకానికి ఫొటోలు మరింత వన్నె తెచ్చాయి.

- కె.పి.అశోక్ కుమార్

స్వీకారం

పేలిపోతున్న ప్రపంచీకరణ

దేశదేశాల ఆర్థిక నిపుణుల అభిశంసనలు

రచన : సుకోమల్‌సేన్, ప్రచురణ : సి.ఐ.టి.యు. రాష్ట్ర కమిటీ, ఆంధ్రప్రదేశ్; వెల : రూ. 1/-, ప్రతులకు : ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు.

మానవతపై దాడి

గుజరాత్ మారణకాండపై విచారణ నివేదిక

తెలుగు : గౌతమ్; వెల : రూ.30/-, ప్రతులకు : హైదరాబాద్ బుక్‌ట్రస్ట్, హైదరాబాద్; ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు.

కోటీశ్వరులు కావడం ఎలా?

మీ రూపాయిని కోట్లుగా మార్చే మార్గాలు

రచన : పినిశెట్టి; వెల : రూ. 50/-, ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ అన్ని బ్రాంచీలు; ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు; నవోదయ పబ్లిషర్స్, విజయవాడ, గుంటూరు, ఋషి ప్రచురణలు, విజయవాడ

నటన, చిత్రలేఖనం రెండిటినీ అతడు రెండు కళ్లుగా భావిస్తాడు. అటు కాన్వాస్‌పై అపురూప చిత్రాలకు ప్రాణం పోయగలడు, ఇటు రంగస్థలంపై తన నటనాచాతుర్యంతో ప్రేక్షకుల్ని పరవశింప చేయగలడు. ఆయనే మన అమ్మగుంట చెంగారెడ్డి. ఒకపక్క రంగు రంగుల తైలవర్ణ చిత్రాలతో మమేకమవుతూనే మరోపక్క ముఖానికి రంగుపులుముకొని ద్వి'కళా'రంగంలో ఆయన రాణిస్తున్నారు. కళ ద్వారా సంఘీభావాన్ని పురికొల్పడమే నా ప్రయత్నమంటూ చెప్పే వైవిధ్య కళాకారుడు చెంగారెడ్డి గురించి ఈ వారం తెలుసుకుందాం.



సాళ్వనరసింహ రాయలుగా చెంగారెడ్డి

కళద్వారా సంఘీభావాన్ని చాటుతా-చెంగారెడ్డి

వ్యక్తిగత వివరాలు

చిత్తూరు జిల్లా పానకాల గ్రామంలో 1947 సంవత్సరంలో జూన్ 4వ తేదీన శ్రీమతి రాజమ్మ, శ్రీనివాసరెడ్డి దంపతులకు జన్మించిన చెంగారెడ్డి వృత్తిరీత్యా శ్రీవెంకటేశ్వర మూగ బధిర పాఠశాలలో చిత్రకళ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. తన చిత్రకళా ప్రతిభతో అక్కడి విద్యార్థులకు సప్తవర్ణాలను ఆవిష్కరించి వారందరితో మిత్రునివలే మెలగడం చెంగారెడ్డి నిత్యకృత్యం.

చిత్రకారుడిగా

చిన్నప్పటి నుండి అలవడిన చిత్రకళాభిరుచికి శాస్త్రీయపరమైన మెరుగులు దిద్దుకొని క్రమంగా ఆ కళలో ప్రావీణ్యత సంపాదించిన చెంగారెడ్డి చిత్రకళ బోధకులుగా మారారు. తిరుమల తిరుపతి ఆధ్యాత్మిక మాసపత్రికైన 'సప్తగిరి' మాసపత్రికకు ముఖ చిత్రాలను చిత్రించి ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. శ్రీవెంకటేశ్వరస్వామి, అలివేలు మంగమ్మ తదితర దేవతామూర్తుల చిత్రాలతోపాటు వాగ్గేయకారులు, సంఘసంస్కర్తలు, దేశనాయకులు మొదలగు ఎన్నో చిత్రాలు చెంగారెడ్డి కళా ప్రాచుర్యానికి దోహదపడ్డాయి. చిత్రకళా ప్రదర్శనద్వారా విమర్శకులను సైతం ఆకర్షించిన చెంగారెడ్డి తాను చిత్రించిన చిత్రాలకు రాష్ట్ర అంతర్రాష్ట్ర స్థాయిలో పలు బహుమానాలు అందుకున్నారు.



సంగీత త్రిమూర్తులను చిత్రిస్తున్న చెంగారెడ్డి

నటుడిగా ...

1973 సంవత్సరంలో బుర్రకథ ద్వారా మొట్టమొదటి సారిగా రంగస్థలంపై కాలుమోపి, రావణ ప్రతిజ్ఞ ఏకపాత్రాభినయం, సాంఘిక నాటకాలైన 'గుండెలు మార్చబడును', 'ఏక్‌దిన్‌కా సుల్తాన్', 'మధనంలో హాలాహలం' తదితర నాటకాల్లో ఉత్తమనటుడిగా ప్రశంసలు అందుకున్నారు. పురందరదాసు, అన్నమయ్య, కుసుమతి సందేశం, శ్రీనివాస కళ్యాణం తదితర పౌరాణిక నాటకాల్లో ప్రధానమైన పాత్రలు పోషించి పేరు తెచ్చుకున్నారు. వెంకటేశ్వరుని పాత్రకు అభిమానులు వేదికపైకి వచ్చేసి దేవునిలా భావించి మొక్కడం మరచిపోలేని సంఘటనని చెంగారెడ్డి చెబుతుంటారు. ఇదే 'శ్రీనివాస కళ్యాణం' పౌరాణిక నాటకంలోని వెంకటేశ్వరుని పాత్రకు 1998వ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వంనుండి చెంగారెడ్డి 'నంది' గెల్చుకోవడం విశేషం.

ఆశయం

నటుడిగా.. చిత్రకళాకారుడిగా ప్రజల్లో తిరుగుతూ.. ప్రజల మధ్య సంఘీభావాన్ని చాటడమే నా కళాగమనమంటూ నినదించే ద్వికళా ప్రావీణ్యుడు చెంగారెడ్డి మునుముందు మరింతగా ఆయా కళల్లో రాణించాలని కోరుకుందాం. ●

* పొత్తూరి రాజేంద్ర ప్రసాద్ వర్మ

గ్రామ సభ కోసం మైచర్లపాలెంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. గ్రామ సచివాలయం వద్ద వేదికను ఏర్పాటు చేశారు. గ్రామస్తులు ఒక్కొక్కరు చేరుతున్నారు.

మండల స్థాయి అధికారులంతా వచ్చారు.

గ్రామస్తులు సమస్యలను ఏకరువు పెట్టారు. ఇళ్ళ పట్టాలు కావాలని... రేషన్ కార్డులు కావాలని కొంతమంది దరఖాస్తులు ఇచ్చారు.

అధికారులు వాటిని నమోదు చేసుకున్నారు.

ఒక్కొక్క శాఖకు చెందిన అధికారి తమకు సంబంధించిన అధికారిక వివరాలను ఉపన్యాసం రూపంలో వెల్లడించారు.

విధిని ఎదిరించిన వితంతువుల గ్రామం

ఇంతలో

ఇరవై ఏళ్ళ యువతి వేదిక వద్దకు వచ్చింది.

చేతిలో దరఖాస్తు ఉంది.

"ఏం కావాలి?" కాగితాన్ని తీసుకుంటూ అడిగాడు ఆ అధికారి.

"నా పేరు తోకల దేముడమ్మండి... వితంతు పింఛను కావాలి..." నెమ్మదిగా అంది.

అప్పుడు పరీక్షగా చూశాడు.

వైధవ్యానికి గుర్తుగా నుదుటి మీద బొట్టు లేదు. చేతులకు గాజులు లేవు.... 'బాల వితంతువు కాబోలు...' అనుకున్నాడు ఆ అధికారి.

"ఏ ఆధారం లేదు బాబూ! కూలి పనికి ఇంటిలో వారు పంపించరు..." నెమ్మది నెమ్మదిగా చెప్పింది.

ఆ అధికారికి ఏం సమాధానం చెప్పాలో తెలియలేదు.

"చిన్న వయసులో వితంతు పింఛను రాదమ్మా! మరేదైనా సహాయానికి చూస్తాను..." అన్నాడు.

ఇంతలో గ్రామ తలారీ అక్కడికి వచ్చాడు - "అయ్యా! మీరు పింఛన్లు ఇవ్వాలంటే ఈ గ్రామస్తులందరికీ ఇవ్వాలి... గడపకొక వితంతువు ఉంది-" నవ్వుతూ చెప్పాడు.

ఆ మాటలు అధికారి గుండెలో గుచ్చుకున్నాయి.

"నిజమా?" అడిగాడు.

"మా ఇంటిలోనే నలుగురున్నారు.. ఎవ్వరికీ ఏ సాయం అందలేదు.." తోకల దేముడమ్మ చెప్పింది.

అధికారుల బృందం గ్రామ సభను ముగించింది.

ఒక్కొక్కరు లేచి జీపులు... కార్లు... ఎక్కారు... ఆ అధికారి పింఛను దరఖాస్తును ఫైల్లో పెట్టుకుని లేచి నిల్చున్నాడు - "వారం రోజుల్లో మీ ఊరు వస్తాను... వివరాలన్నీ తెలుసుకుంటాను" అంటూ అందరితో బాటు కదిలి ముందుకు వెళ్ళిపోయాడు.

గ్రామసభలో మొదటిసారి ఈ విషయాలను తెలుసుకున్న అధికారి రాంబాబు ఒక నివేదిక రూపొందించి ఉన్నతాధికారులకు సమర్పించారు. బాల్యవివాహాలు చేయవద్దని, అందరూ అక్షరాస్యులు కావాలని యువకుల్ని సమీకరించి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో మహిళలందరినీ ఏకం చేసి డ్వాక్రా గ్రూపు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి, పొదుపు విషయాలను వారికి తెలియజేశారు. భర్తలను కోల్పోయిన వారందరికీ ప్రత్యేక అనుమతితో పింఛన్లు, కరవు భత్యాలు మంజూరయ్యాయి. ఈ మహిళల ఉపాధికి కొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారి పథకాల్లో భాగస్వామ్యాన్ని కల్పించాయి. ఒక అధికారి కృషితో వీరి జీవితాల్లో వెలుగులు ప్రసరిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే చైతన్యంతో తమ కాళ్ళమీద తాము నిలబడుతున్నారు. జీవితాంతం తోడుగా ఉండి, చేదోడుగా వుండవలసిన భర్త లేదన్న బాధ వీరిలో కన్పించకుండా కృషి జరుగుతోంది.

* * *

విశాఖపట్నం జిల్లా చోడవరం మండలం మైచర్ల పాలెం ఓ చిన్న గ్రామం.... సాంప్రదాయకమైన కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. 920 మంది జనాభాలో 572 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 279 మంది మహిళలు 293 మంది ఉన్నారు. వీరిలో వందమంది భర్తలు చనిపోయి వితంతువులుగా ఉన్నారు.



తోకల దేవుడమ్మ కుటుంబంలోని వితంతువులు

బాల్యవివాహాలు ఎక్కువ జరగడం వల్ల గ్రామంలో వితంతువుల సంఖ్య పెరిగిపోయింది. తోకల దేముడమ్మ (20) వితంతువు.. ఆమెతో పాటు ఆ ఇంటిలో నివసిస్తున్న మరో ముగ్గురు కూడా భర్తలను కోల్పోయిన వారే. వారందరూ ఒక పూరిపాకలో నివసిస్తున్నారు.

దేముడమ్మ భర్త చనిపోయాడు. మామ చనిపోవడంతో అత్త తోకల కనకలమ్మ (62) ఆడపడుచు మైచర్ల మాలెమ్మ (56) ఆమె కుమార్తె నానుబల్లి నారాయణమ్మ (40) కూడా భర్తలను కోల్పోయి ఒకరికొకరు తోడుగా జీవనాన్ని గడుపుతున్నారు. భూరే అప్పల నర్సమ్మ అనే యువతి కూడా మైనారిటీ తీరకముందే పెళ్ళి చేయడంలో భర్త చనిపోయి వితంతువుగా మారింది. ఆమె తల్లి రామయ్యమ్మ కూడా భర్తను కోల్పోయింది. తల్లి కూతుళ్లు తమను ఆదుకునే దిక్కు లేక బిక్కుబిక్కు మంటున్నారు.

భూరి అచ్చెయ్యమ్మ భర్తను కోల్పోయింది. ఆమె కుమార్తెలు రాములమ్మ, మాలెమ్మలను పక్క గ్రామంలో అప్పలరాజుతో వివాహం చేసింది. అక్కా చెల్లెళ్లను పెళ్ళాడిన అప్పుల రాజు అర్థాంతరంగా చనిపోవడంతో వారిద్దరూ వితంతువులైపోయి పుట్టింట్లో తల్లి వద్దే ఉంటున్నారు.

దరిమిశెట్టి కనకమ్మకు పదేళ్ళ వయసులోనే పెళ్ళి చేశారు. అదీ రెండవ భార్యగా, పందొమ్మిది సంవత్సరాలకే భర్తను కోల్పోయి వితంతువు అయింది. ఆమె బంధువు దరిమిశెట్టి మాణిక్యం కూడా వితంతువుగానే కాలాన్ని వెళ్ళదీస్తోంది.

ఈ గ్రామంలో ప్రతి గడపలోనూ కనీసం ఒకరిద్దరు అయినా భర్తను కోల్పోయిన వారు ఉన్నారు.

* * *

మైచర్లపాలెం వివరాలు అధికారులను విస్మయానికి గురి చేశాయి. వితంతువులతో పాటు భర్తలు వదిలేసిన భార్యలు కూడా మరో ఇరవైమంది ఉన్నట్లు గుర్తించారు.

గ్రామసభలో మొదటిసారి ఈ విషయాలను తెలుసుకున్న అధికారి రాంబాబు ఒక నివేదిక రూపొందించి ఉన్నతాధికారులకు సమర్పించారు.

బాల్యవివాహాలు చేయవద్దని, అందరూ అక్షరాస్యులు కావాలని యువకుల్ని సమీకరించి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో మహిళలందరినీ ఏకం చేసి డ్వాక్రా గ్రూపు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి, పొదుపు విషయాలను వారికి తెలియజేశారు. భర్తలను కోల్పోయిన వారందరికీ ప్రత్యేక అనుమతితో పింఛన్లు, కరవు భత్యాలు మంజూరయ్యాయి. ఈ మహిళల ఉపాధికి కొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారి పథకాల్లో భాగస్వామ్యాన్ని కల్పించాయి. ఒక అధికారి కృషితో వీరి జీవితాల్లో వెలుగులు ప్రసరిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే చైతన్యంతో తమ కాళ్ళమీద తాము నిలబడుతున్నారు. జీవితాంతం తోడుగా ఉండి, చేదోడుగా వుండవలసిన భర్తలు లేరన్న బాధ వీరిలో కన్పించకుండా కృషి జరుగుతోంది.

మైచర్లపాలెం వితంతువుల జీవితాల్లో వెలుగుల కోసం ప్రస్థానం మొదలైంది. ●

✻ కొండబాబు

భావానికి తగ్గట్లు..

"రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా పుష్కరాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం 190 కోట్లతో ఏర్పాట్లు చేస్తోంది. పుష్కరాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం లేదని, ఆ విధంగా తమ ఏర్పాట్లు వున్నాయని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో అంటువ్యాధులు రోజురోజుకూ విస్తరిస్తున్నందున, ఆ మేరకు జాగ్రత్తలు కూడా తీసుకున్నామని చెప్పారు. వ్యాధులకు కారణమైన దోమలు అభివృద్ధి చెందడమే ఇందుకు కారణమని, దోమల నివారణకు చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. పుష్కరఘాట్లలో ప్రమాదాలకు అవకాశం లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టామన్నారు."

పత్రికలోని వార్తను ఆసాంతం చదువుతూ, బాధపడి పోయాడు సుబ్రహ్మణ్యం. అతగాడికి ఒక విధమైన అసహనం కలిగింది. రోజూ పత్రికలు చదువుతాడు. రోజూ విసిగిపోతాడు. ఎవరితో చెప్పుకోవాలో, ఏమి చెప్పకోవాలో, ఎలా చెప్పుకోవాలో అర్థం కాకుండా వుంది. అతని బాధ వార్త గురించి కాదు. వార్తల్లో వాడిన భాష గురించి. అతగాడికి కొన్ని వార్తల్లో వాడే భాష మింగుడు పడదు. ఉపన్యాసాలయితే ఇక చెప్పనే అవసరం లేదు. భరించలేడు. చెప్పాలనుకున్నది సూటిగా, స్పష్టంగా చెప్పలేకపోతే ఎలా? రాయలేకపోతే ఎలా? అనేది అతడి బాధ. పైగా చాలా విషయాలు తెలిసిన పాత్రికేయులు కూడా అలా రాస్తుంటే ఎలా భరించడం? అని తెగ బాధపడిపోతుంటాడు.

"రాష్ట్రంలో కరువు నెలకొంది. ప్రజలు కష్టాలు పడుతున్నారని ప్రభుత్వానికి తెలుసు. అదే మాదిరిగా ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది"... ఇలాంటి ప్రసంగాల్లో 'అదే మాదిరిగా' అనే పదం దేనిని తెలియజేస్తుంది? ఎందుకు అలా పొడిగా మాట్లాడడం? అని బాధపడిపోతాడు పాపం.

ఉపోద్ఘాతంలో పేర్కొన్న వార్తలోనూ అతడు అలాంటి 'అసహనం' కలిగించే భాషనే గమనించాడు. అందుకే అసంతృప్తికి గురయ్యాడు.

ఎంతో గొప్ప పత్రిక అని ప్రచారమవుతున్న పత్రికలోనూ తనకు అదే భాష కనిపిస్తోంది చెప్మా! అని బాధపడిపోతున్నాడు.

' ఒక విధమైన ఫీలింగ్ కలిగింది' అని ఎవరైనా అంటే ఆ 'ఒక విధమైన' ఫీలింగ్‌ను భాషలో చెప్పలేమా? మాట్లాడేటప్పుడు వదాలకోసం తడుముకోవచ్చుగానీ, రాసేప్పుడు తడుముకోవాలా? అదీనూ రాసే ప్రొఫెషన్‌లో వున్న వాళ్ళు తడుముకోవచ్చునా?... ఇలా ప్రశ్నలు సంధిస్తుంటాడు.

ఒక భావం చెప్పాలనుకునుకున్నప్పుడు దానికి సరిపోయే పదాన్ని కాక వేరే అర్థాన్నిచ్చే పదాలను రాస్తున్నారనేది సుబ్రహ్మణ్యం అసలు బాధ. ఏ భాషా శాస్త్రాలు చదువుకున్న వారినో, భాషా ఆసక్తి వరులనో పట్టుకొని ఇలాంటి వదాలపై నిలవేస్తుంటాడు.

ఉదాహరణకు పైన పేర్కొన్న వార్తలో 'ప్రమాదాలు జరిగే అవకాశం' లేదనే వ్యాఖ్యనే చూద్దాం. ప్రమాదాలు జరగడం అవకాశమా? అవకాశం అయితే అందరూ దాని కోసం ఎదురు చూస్తున్నారా? అని ప్రశ్నిస్తాడు. నిజమే కదా? ప్రమాదం అవకాశం ఎలా అవుతుంది? తర్వాత మరింత లోతుగా చర్చిద్దాం!

పాఠక స్పందన

జీవనశైలి బాగుంది

జులై 27, 2003 ఆదివారం అనుబంధంలో జీవన శైలి శీర్షికన ప్రచురించిన 'స్నేహితురాలు' బాగుంది. స్నేహితురాళ్ళు ఇద్దరూ తమ భావాలను పంచుకొన్న తీరు బాగుంది.

– మేడూరి సత్యనారాయణ, తిరువూరు, కృష్ణాజిల్లా

అర్థంకాని 'కచేరి'

జులై 27, 2003 ఆదివారం అనుబంధంలో ప్రచురించిన కచేరి బాగాలేదు. అందులో ఉపయోగిస్తున్న భాష చదువుకోడానికి అనువుగా లేదు. స్నేహితురాలు జీవనశైలిలో ఇద్దరిమధ్య వున్న స్నేహాన్ని తన తల్లి కూడా చాలా చక్కగా సమాధానం చెప్పింది. బీర్బల్ కథలు చాలా బాగున్నాయి. అలాగే టూరిస్ట్‌గైడ్, కథ బాగున్నాయి.

– ప్రతిభ, నల్గొండ; నవ్య, హైదరాబాద్

సంపాదకీయం హైలైట్

జులై 13, 2003 ఆదివారం అనుబంధంలో ప్రచురించిన 'ఏం చేయనున్నాడో వాన దేవుడు' సంపాదకీయం హైలైట్. అనిశెట్టి రజిత గారి 'కోతివరాలు' కవిత హృద్యంగా వుంది. పాలక వర్గం తాలూకు ఆచరణకు రాని వాగ్దానాలను, జన సామాన్యాన్ని బూటకపు మాటలతో మాయ చేసే ప్రవృత్తిని, ఎత్తుగడలను బట్టబయలు చేసింది. మట్టిచెట్టు కవిత కూడా సందేశాత్మకంగా వుంది. బుక్ రివ్యూకూడా బాగుంది.

– సువారపు రామచంద్రరావు, తిరువూరు

మనకేది సంస్కారం?

జులై 20, 2003 ఆదివారం అనుబంధంలో పిల్లల్ని పీడిస్తున్న వింత వ్యాధుల కవర్ స్టోరీ చాలా విజ్ఞాన దాయకంగా ఉంది. తప్పక చదవాల్సిన వ్యాసం. మనవంతు బాధ్యతలు విస్మరిస్తే ప్రబలే వ్యాధులెక్కువని మాత్రం తెలుసుకోవాలి.

– కృష్ణశ్రీజ్యోతి, అనకాపల్లి

నీతి కథలు చాలా బాగున్నాయి.

జులై 27, 2003 ఆదివారం అనుబంధంలో ప్రచురించిన బాలవికాసం బాగుంది. 'దురాశ' కథ చాలా బాగుంది. బంగారు ఆభరణాల కోసం ముగ్గురూ ఒకరినొకరు చంపుకొని ఎలా నాశనమయ్యారో కథలో చక్కగా వివరించారు. కథలు మనిషిలో గుణాన్ని బయటికి తెప్పిస్తుంది. ఇలా నీతి కథలు రాయాలని నా ఆశ.

– వై.గణేష్, ఆత్మకూర్, నల్గొండ

విద్యార్థి, ఉద్యోగార్థుల సమాచార మార్గదర్శి

- పాఠశాల విద్యార్థులకు 'ప్రిపరేషన్' పాఠాలు
- విద్యార్థులకు కొత్త కోర్సుల అడ్మిషన్‌లు
- ఉద్యోగార్థులకు 'ఎంప్లాయ్‌మెంట్ ఆపార్చునిటీస్'
- 'కంప్యూటర్ ఛానెల్'లో ఐ.టి. న్యూస్
- విద్యావేత్త ఐఐటి రామయ్యగారి 'కౌన్సిలింగ్'
- 'వ్యక్తిత్వవికాసం'/మ్యాథ్స్ స్కిల్స్...... ఇలా

అందరికీ అవసరమైన సమాచారమందించే

ఏకైక విద్యా ఉద్యోగ వారపత్రిక

- అమూల్యమైన ఈసమాచారం అతి స్వల్పధరకే

దీపిక చందా వివరాలు :

సంవత్సర చందా: ఏజెంటు ద్వారా రూ. 150లు, పోస్టుద్వారా రూ. 160 లు

అర్థసంవత్సర చందా: ఏజెంటు ద్వారా రూ. 80లు, పోస్టుద్వారా రూ. 85 లు

మీ అడ్రసు తెలుపుతూ చందాలను ఎం.ఓ/డి.డి. రూపంలో పంపించగలరు.

మా అడ్రసు : 1-1-298/4, స్ట్రీట్‌నెం. 1, అశోక్‌నగర్, హైదరాబాద్-20, ఫోన్ : 7665420, 7663761,
మేనేజర్ : 7673787, ఫ్యాక్స్ : 763921, website : www.prajasakti.com, e-mail : prajasakti@hotmail.com

చందాదారులుగా చేరండి సమాచారం మీముంగిట నిలుస్తుంది

అక్షరాభ్యాసం వయస్సులో భిక్షాటనం
బాలల సంక్షేమం కలలకే పరిమితం